

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

బుధవారం 27, ఆగస్టు -2025 4 పేజీలు

మట్టి విగ్రహాలను వాడుదాం...పర్యావరణాన్ని పరిరక్షిద్దాం : కలెక్టర్ శ్రీ ధర్ చామకూరి

విశాలాంధ్ర-రాయచోటి: మట్టి గణేష్ విగ్రహాలను వాడుదాం... పర్యావరణ పరిరక్షణకు చేయూత నిద్దాం ప్రజలకు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పిలుపునిచ్చారు. ఈనెల 27న వినాయక చవితి పండుగను పురస్కరించుకొని జిల్లా కాలుష్య నియంత్రణ మండలి, రాయచోటి పురపాలక సంఘం వారి ఆధ్వర్యం లో మంగళవారం రాయచోటి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద కలెక్టర్ ఆధ్వర్యంలో 1500 మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

సహజ రంగులతో తయారు చేసిన మట్టి గణేష్ విగ్రహాలను వాడి వాటిని ప్రోత్సహించాలని, పర్యావరణ పరిరక్షణకు మన వంతు బాధ్యతగా చేయూతను అందిద్దామని పిలుపునిచ్చారు. పండుగను పర్యావరణానికి అనుకూలంగా జరుపుకుందామని, చెరువులు, జలవనరులకు నష్టం కలిగించే వ్యర్థ పదార్థాల వినియోగం తగ్గిందాం. ఈ కార్యక్రమంలో జిల్లా కాలుష్య నియంత్రణ మండలి ఇంజనీర్ సుధా, రాయచోటి తాసిల్దార్ నరసింహ కుమార్, మున్సిపల్ కమిషనర్ జి.రవి, ఏఈఈ అనిల్ కుమార్ రెడ్డి, అనాలసిస్ట్ సునీల్ కుమార్, సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి వనరుల ఖిల్లా కొప్పర్తి ఇండస్ట్రియల్ పార్క్ :కలెక్టర్ డా. శ్రీ ధర్ చెరుకూరి

కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, జిల్లా ఎస్పీ ఈజీ అశోక్ కుమార్‌తో కలిసి కొప్పర్తిలో ఏపీఐఐసీ మెగా ఇండస్ట్రియల్ హబ్ పరిశీలన

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : జిల్లాలో ప్రధాన ఉపాధి వనరుల ఖిల్లాగా కొప్పర్తి ఏపీ ఐఐసీ మెగా ఇండస్ట్రియల్ హబ్ వెలుగొందు తోందని, ఉద్యోగ ఉపాధి అవకాశాలకు కొరత లేదని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అన్నారు. మంగళవారం కొప్పర్తిలోని దాదాపు 600 ఎకరాల్లో ఏర్పాటైన మెగా ఇండస్ట్రియల్ హబ్ లో ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్ ను జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, జిల్లా ఎస్పీ ఈజీ అశోక్ కుమార్ తోకలిసి పరిశీలించారు. సెప్టెంబర్ 2న రాష్ట్ర విద్యా శాఖ, ఐటి శాఖామంత్రి జిల్లాలో పర్యటించనున్న సందర్భంగా.. కొప్పర్తి ఇండస్ట్రియల్ పార్కులో నూతనంగా నిర్మించిన ఎగ్జిక్యూటివ్ గెస్ట్ హౌస్ ను అలాగే.. నూతనంగా ఏర్పాటైన "టెక్నో డోమ్ ఇండియా ప్రయివేటు లిమిటెడ్", రెడీమేడ్ సూట్స్ తయారు చేసే "టెక్సానా ఇండియా ప్రయివేటు లిమిటెడ్" పరిశ్రమల్లో ప్రొడక్షన్ ను మంత్రిచే ప్రారంభోత్సవం చేయించే యోచనలో జిల్లా యంత్రాంగం సన్నాహాలు చేస్తోంది. అందులో భాగంగా.. అధునాతన సదుపాయాలతో నిర్మితమైన ఎగ్జిక్యూటివ్ గెస్ట్ హౌస్ తోపాటు ఆయా పరిశ్రమల యూనిట్లను జిల్లా కలెక్టర్ పరిశీలిం చారు. సందర్భంగా

2 లో

పారిశ్రామికవేత్తల దరఖాస్తులకు అనుమతులు మంజూరు చేయాలి

విశాలాంధ్ర-రాయచోటి: సింగిల్ డెస్క్ విధానం క్రింద జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల నుండి అందిన దరఖాస్తులకు త్వరితగతిన అనుమతులు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం స్థానిక జిల్లా కలెక్టరేట్ ఛాంబర్ నందు పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో సింగిల్ డెస్క్ విధానం క్రింద గడచిన త్రైమాసికంలో అందిన దరఖాస్తుల పరిష్కారం, చిన్న, మధ్య తరహా పరిశ్రమల ప్రోత్సాహానికి వివిధ రాయితీల మంజూరు అంశాలపై సమీక్షించి పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గత కాలంలో పరిశ్రమల స్థాపనకు 923 దరఖాస్తులు అందగా, సింగిల్ డెస్క్ విధానంలో వాటిలో 845 పరిశ్రమలకు అనుమతులు మంజూరయ్యాయని, మిగిలిన 77 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని తెలిపారు. 19 యూనిట్లకు రూ.56.94 లక్షల విలువైన రాయితీలు మంజూరు చేసినట్లు కమిటీ ఆమోదం తెలిపింది.

పి4 విధానంలో భాగస్వాములు కండి

నాలుగో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ మనదే
పారిశ్రామిక అభివృద్ధికి ప్రభుత్వం కృషి
సంక్రాంతికి టిడ్కో గృహాల పంపిణీ..
ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది..

విశాలాంధ్ర- యర్రగుంట్ల : ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించిందని అమెరికా, చైనా, జర్మనీ తర వాతి స్థానంలో మన దేశం ఉందని స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆదినారాయణ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం టిడిపి నియోజకవర్గ బాధ్యులు భూపేష్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే ఇక్కడ విలేకరులతో మాట్లాడారు. ప్రధానమంత్రి మోదీ అవలంబిస్తున్న విధానాలు త్వరలో మూడవ స్థానానికి చేరుస్తాయని ఆది గుర్తు చేశారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ పి 4 విధానంలో భాగస్వాములు కావడం ద్వారా పేదల ఇంట్లో పండుగ వాతావరణం తేవాలని, మంచి కార్యక్రమానికి తమ వంతు సహకరిస్తే చరిత్రలో నిలిచిపోతారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎవ రూ శాశ్వతం కాదని, అందుకే చనిపోయాక కూడా గుర్తు ఉండి పోయేలా వ్యవహరించాలని ఆది సూచిం చారు. పారిశ్రామికంగా

2 లో

లింగనిర్ధారణ నిషేధిత చట్టాన్ని అమలు చేయండి

అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

విశాలాంధ్ర-రాయచోటి: గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టంలో నిర్దేశించిన అంశాలను పకడ్బందీగా అమలు చేస్తూ లింగ నిర్ధారణ వెల్లడి నిషేధంపై పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో గర్భస్థ పిండ లింగ నిర్ధారణపై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిషేదిత చట్టంలోని నిబంధనల మేరకు స్కాన్ సెంటర్లు లేదా డయాగ్నస్టిక్ సెంటర్లు లింగ నిర్ధారణ చేసినట్లయితే కఠిన చర్యలు తప్పవన్నారు. లింగ నిర్ధారణ కోసం ప్రయత్నించినా లేదా ప్రోత్సహించిన వారిపై కూడా చర్యలు తప్పవన్నారు. ప్రతి ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులలో ఈ చట్టంపై అవగాహన కోసం ఫ్లెక్సీల బోర్డ్స్ ఏర్పాటు చేయాలన్నారు. కొత్త స్కాన్ సెంటర్స్ తప్పనిసరిగా జిల్లా కమిటీ వద్ద రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ప్రతి 5 సంవత్సరాలకు రెన్యూవల్ నిమిత్తం నెల రోజుల ముందే అప్లై చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రెన్యువల్ కు వచ్చే స్కానింగ్ కేంద్రాలు హైపవర్ మిషన్ వాడాలని లేనిపక్షంలో

2 లో

అభివృద్ధిని ఓర్వలేకనే వైసీపీ నేతల విమర్శలు :శ్రీనివాసరెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి హామీలన్ని అమలు చేస్తుండగా వైసిపి నేతలు దిక్కుతోచక చేస్తున్న విమర్శలను ఖండిస్తున్నామని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి తెలిపారు. మంగళవారం ద్వారకా నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెగా డీఎస్సీ ద్వారా 16,347 టీచర్ పోస్టులను పారదర్శకంగాతెలిపారు భర్తీ చేస్తున్నామని తెలిపారు. వైసిపి హయాంలో ఒక్క డీఎస్సీ నిర్వహించలేనే విషయాన్ని ఆ పార్టీ నేతలు గుర్తించుకోవాలన్నారు. ఉపాధ్యాయ నియామకాలకు సంబంధించి రెండు, మూడురోజుల్లో అభ్యర్థులకు నియామక పత్రాలు అందరూ ఉన్నాయని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తూ విద్యా విధానంలో సమూల మార్పులు చేసి సంస్కరణలు తీసుకొచ్చిందన్నారు. విద్యకు సంబంధించిన నూతన ఒరవడిని తీసుకువచ్చిన ఘనత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కే దక్కిందన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి హెూదాలో గతంతోపాటు ప్రస్తుత పాలనలో 1,96,619 డీఎస్సీ పోస్టులు భర్తీ చేశారన్నారు. ఇక పెన్షన్లు రూ. 4, 6, 10, 15 వేలు చొప్పున పెన్షన్లు ఇస్తున్న ప్రభుత్వంగా కూటమి ప్రభుత్వం చరిత్ర సృష్టించిందన్నారు. మహిళలకు సంవత్సరానికి

మూడు ఉచిత సిలిండర్లు, స్త్రీ శక్తి పేరిట ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పేరిట ఒకేసారి రూ.900 కోట్లు 67 లక్షల మందికి అందజేసినట్లు పేర్కొన్నారు. ఒకవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధితో ముందుకు సాగుతున్న కూటమి ప్రభుత్వం పట్ల వైసిపి నేతల వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. వైసిపి నేతలకు రిజర్వాయర్లకు నీళ్లు రావడం కూడా ఇష్టం లేదని అర్థమవుతోందన్నారు. ప్రభుత్వం చేసే తప్పును ఎత్తిచూపకుండా నిరాధరణలు ఆరోపణలు చేస్తే ప్రజలే తగిన బుద్ధిచెబుతారని హెచ్చరించారు. అలాగే వినాయక చవితి పండుగ నిర్వహణలో పోలీసులు ఎలాంటి ఇబ్బందులు కలిగించరాదని ఇప్పటికే స్పష్టం చేశామన్నారు. వినాయక మండపాలకు ఉచితంగా విద్యుత్ సరఫరా అందేలా చర్యలు చేపట్టామన్నారు. ప్రజలు శాంతిభద్రతలకు ఇబ్బందులు లేకుండా ఆనందంగా పండుగను నిర్వహించుకోవాలని కోరారు. సమావేశంలో కార్పొరేటర్ సుబ్బారెడ్డి, పాలకొండ్రాయుడు దేవస్థానం చైర్మన్ రెడ్డయ్య, టిడిపి నగర ఉపాధ్యక్షులు మన్సూర్ అలీ ఖాన్, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు తిరుమలేష్ పాల్గొన్నారు.

ఉపాధి వనరుల ఖిల్లా కొప్పర్తి ఇండస్ట్రియల్ పార్క్ :కలెక్టర్ డా. శ్రీ ధర్ చెరుకూరి

(మొదటి పేజీ తరువాయి)

మెగా ఇండస్ట్రియల్ పార్కులో నిర్వహణలో ఉన్న ఎల్ఈడి మానిటర్ల ఉత్పత్తి కంపెనీ "టెక్నో డోమ్ ఇండియా ప్రయివేటు లిమిటెడ్", రెడీమేడ్ సూట్స్ తయారు చేసే "టెక్సానా ఇండియా ప్రయివేటు లిమిటెడ్" పరిశ్రమలను అక్కడి ఉత్పత్తులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో పరిశ్రమల అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా మంచి సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఆ దిశగా కొప్పర్తి పారిశ్రామిక వాడను.. రాష్ట్రంలోనే మోడల్ ఇండస్ట్రియల్ పార్కుగా తీర్చిదిద్దేందుకు జిల్లా యంత్రాంగం కృషిచేస్తోందన్నారు. భవిష్యత్తులో జిల్లా పారిశ్రామికంగా మరింత అభివృద్ధిలోకి రానుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, ఏపి ఐఐసీ జోనల్ మేనేజర్ శ్రీనివాస మూర్తి, ఇండస్ట్రిస్ జీఎం చాంద్ బాషా, సికె దిన్నె తహసీల్దార్ నాగేశ్వరరావు, సంబందిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పి4 విధానంలో భాగస్వాములు కండి

(మొదటి పేజీ తరువాయి)

అభివృద్ధి చెందినప్పుడే ఆ ప్రాంత ప్రజల జీవన విధానం మెరుగవుతుందని ప్రభుత్వ విప్ గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందుకోసం పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తోందని ఎమ్మెల్యే వివరించారు. పదవీ విరమణ పొందిన ముఖ్యంగా వైద్యులు. ఉపాధ్యాయుల తోపాటుఇతర ఉద్యోగులు సైతం ఎంతో కొంత సమయం తమ వృత్తిని కొనసాగిస్తే ప్రజలకు ఓ మేరకు ప్రయోజనం చేకూరుతుందని ఆది పేర్కొన్నారు. యువత విద్యను అభ్యసించడం ద్వారా అవకాశాలను అందిపుచ్చుకోవా లని, అలా కాకుండా స్థానికంగా ఉపాధి, ఉద్యోగాల కోసం రాజకీయ నేతలను ఆశ్రయిస్తే ప్రయోజనం ఉండదని ఎమ్మెల్యే తెలిపారు. గండికోట జలాశయం నుండి ఎర్రగుంట్ల పట్టణ ప్రజల దాహార్తి కోసం రూ 137 కోట్ల పైప్ లైన్ పనులకు టెండర్లు పూర్తి అయ్యాయని త్వరలో పనులు ప్రారంభమవుతాయని ప్రభుత్వ విప్ విలేకరులు అడిగిన ప్రశ్నకు జవాబు ఇచ్చారు. పురపాలికలో మురుగు కాలువల నిర్మాణానికి ప్రస్తుతం రూ 9 కోట్లు ఖర్చు చేయడం జరుగుతోంది అని ఎమ్మెల్యే తెలిపారు. ఈ పనుల ప్రతిపాదనల ను అధికారులు ప్రభుత్వానికి నివేదించినట్లు ఆది పేర్కొన్నారు. పొద్దుటూరు రోడ్డు లోని ఎన్టీఆర్ కాలనీలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పించడం జరుగుతోందని, సంక్రాంతికి టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకుపంపిణీ చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే ప్రకటించారు.

లింగనిర్ధారణ నిషేధిత చట్టాన్ని అమలు చేయండి

(మొదటి పేజీ తరువాయి)

రెన్యువల్ నిలిపివేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో లింగానిర్ధారణ పరీక్షలు జరగకుండా పోలీసు అధికారులతో వైద్యులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ వెంకటాద్రి, డిసిహెచ్ఎస్, డిఎంహెచ్ఓ, శిశు సంక్షేమ శాఖ అధికారి, ఎన్జీవోలు, డిఎల్ఎసి కమిటీ మెంబర్లు, ప్రోగ్రాం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పశు గ్రాసం విత్తనాలు పంపిణీ

విశాలాంధ్ర-పెద్దమండ్యం : తంబళ్లపల్లె నియోజకవర్గం పెద్దమండ్యం మండలంలో పశుగ్రాస విత్తనాల పంపిణీ కార్యక్రమం మంగళ వారం సచివాలయం లో కూటమి నాయకులు ఘనంగా ప్రారంభించారు. పశువులకు ఆహార కొరత రాకుండ చూడాలని వర్షాకాలం దృష్ట్యా పశువుల మేత కోసం ప్రభుత్వం సబ్సిడీ మొక్క జొన్న విత్తనాలను పంపిణీ చేస్తోందని పశు వైద్యాధికారి ఉస్మాన్ అన్నారు. పశువైద్య కేంద్రంలో మండల తెలుగు యువత అధ్యక్షులు నార గంగాధర్, సీనియర్ నాయకులు రఘురామిరెడ్డి, రైతు విభాగ అధ్యక్షులు తుమ్మల మహేశ్వర, లంప వంక చెరువు చైర్మన్ చలపతి నాయుడు, అలాగే రైతులు, నాయకులు కలిసి రాయితీపై మొక్కజొన్న, జొన్న విత్తనాల పంపిణీ ప్రారంభించారు. 75% రాయితీతో పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. అవసరమైన రైతులు పాస్ పుస్తకం, ఆధార్ కార్డుతో పశు వైద్యశాలల్లో రైతు భరోసా కేంద్రాలలో సంప్రదించాలన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పేదలకు వరం : టిడిపి ఇన్చార్జ్ రితేష్ రెడ్డి

విశాలాంధ్ర - బద్వేల్ : బద్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ కే.రీతీష్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. మంగళవారం బద్వేల్ మున్సిపాలిటీకి చెందిన వడ్లపూడి దిలీప్‌కి 184716, అట్లూరు మండలం కొండూరు బీసీ కాలనీకి చెందిన టంగుటూరు వెంకటసుబ్బయ్య కు 55302 రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా రితీష్ రెడ్డి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఎంతోమందికి వైద్య నిత్య రిలీఫ్ ఫండ్ చాలావరకు సద్వినియోగ పడిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వడ్లపూడి నాగభూషణం అట్లూరు మండల పార్టీ అధ్యక్షులు మల్లికార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయకుడిని పూజిస్తాం పర్యావరణాన్ని కాపాడుదాం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : మట్టి వినాయకుడిని పూజిస్తాం పర్యావరణాన్ని కాపాడుదామని వికాస్ కాలేజీల సంస్థ కరస్పాండెంట్ సుల్తాన్ బాబా పేర్కొన్నారు. కడప నగరంలోని నాగరాజు పేట రామాలయం వద్ద వినాయకుడి ఉచిత మట్టి విగ్రహాలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కోదండ రామాలయం కమిటీ చైర్మన్ కె.వి శ్రీహర్ష,కార్యవర్గ సభ్యులు నిత్యానంద,కిరణ్ కుమార్,బాబు,నారాయణ అయ్యప్ప, లక్ష్మీనారాయణ బాలాజీ,మారుతి,బుజ్జి,సతీష్ వెంకట సుబ్బయ్య రమణ సూరి కుమార్,నరసయ్య హరికుమార్ పాల్గొన్నారు.

ఫీల్ అసిస్టెంట్లపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి :హైకోర్టు న్యాయవాది సాల్మన్ రాజు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్ర వ్యాప్తంగా ఫీల్డ్ అసిస్టెంట్ లపై సాగుతున్న కక్ష సాధింపు చర్యలకు స్వస్తి పలికి, విధుల నుంచి తొలగించిన ఫీల్డ్ అసిస్టెంట్లను తక్షణం విధుల్లోకి తీసుకోవాలని హైకోర్టు న్యాయవాది ఎం.సాల్మన్ రాజు డిమాండ్ చేశారు. మంగళవారం ప్రకాష్ నగర్ లోని బీసీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా, రాష్ట్రవ్యాప్తంగా ఫీల్డ్ అసిస్టెంట్ల ను టార్గెట్ చేసి విధుల నుంచి తొలగిస్తున్నారని విమర్శించారు. ఎటువంటి కారణాలు చూపకుండా తప్పుడు కారణాలతో తొలగిస్తున్నారన్నారు. వారిపై ఆరోపణలు వచ్చినప్పుడు సంజాయిషీ తీసుకుని ఆధారాలు ఇచ్చిన తర్వాతే వ్యక్తిగతంగా విచారణ చేసి చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా అధికారులు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. 30 రోజుల్లో ఫీల్డ్ అసిస్టెంట్ లపై వచ్చిన ఆరోపణలపై విచారణ పూర్తి చేయాల్సి ఉండగా ఎక్కడ విచారణ పూర్తిచేసిన దాఖలాలు లేవన్నారు. జిల్లాలో 78 మందిని తొలగించారని, కొంతమందిని రాజకీయ ఒత్తిడికి గురిచేసి బలవంతంగా రాజీనామాలు కూడా చేస్తున్నారని తెలిపారు. జాబ్ కార్డులు ఇచ్చే అర్హత ఫీల్డ్ అసిస్టెంట్లకు లేకున్నా జాబ్ కార్డులు ఇచ్చారన్న పేరుతో తొలగిస్తున్నారన్నారు. విధుల నుంచి తొలగించడమే లక్ష్యంగా పెట్టుకుని వేధిస్తున్నారన్నారు. తక్షణం తొలగించిన వారిని విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో ఫీల్డ్ అసిస్టెంట్ అసోసియేషన్ అధ్యక్షులు గజ్జల సుదర్శన్ రెడ్డి, కార్యదర్శి కె. బయ్యపురెడ్డి, గౌరవ అధ్యక్షులు జాలాశివ, గంగాధర్, సుబ్బరాయుడు, ఓబయ్య పాల్గొన్నారు.

వికలాంగుల పెన్షన్లు ఆపివేస్తే ఉద్యమిస్తాం

సిపిఐ బద్వేల్ పట్టణ కార్యదర్శి పి. బాలు

విశాలాంధ్ర - బద్వేలు : రాష్ట్రవ్యాప్తంగా వికలాంగుల పెన్షన్లు లక్షకు పైగా తొలగించడం అన్యాయమని దీనిపైన ప్రభుత్వం వెంటనే ఒక నిర్ణయం తీసుకొని వికలాంగులకు న్యాయం చేయాలని లేదంటే వికలాంగులను ఐక్యం చేసి పెన్షన్ పై ఉద్యమం నిర్వహిస్తామని సిపిఐ పట్టణ కార్యదర్శి పి బాలు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. స్థానిక జెవి భవన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కండ్లు కాళ్లు లేని వికలాంగులకు అన్యాయం చేయటం వారి పెన్షన్లు తొలగించి వారి జీవనోపాధికి ఆటంకం కలిగిస్తూ వారి మనోవేదనకు మిగిల్చడం చంద్రబాబు నాయుడు కి సరైన పద్ధతి కాదు అన్నారు.2019 జగన్ గవర్నమెంట్ లో అనర్హులు ఉన్నారనే భావనలో ఎన్డీఏ కూటమి జగన్ పై ప్రతాపంతో వికలాంగుల పెన్షన్లను తొలగించడం మంచిది కాదన్నారు. జిల్లా 7 వేల 500 మందికి పైగా అనర్హులుగా పెన్షన్లు లేకుండా చేసి వారిని ఇబ్బందులకు గురి చేయటం సరైనటువంటి పద్ధతి కాదన్నారు.అలాంటి డాక్టర్లు పోయిన చట్టరీత్యా శిక్ష విధించాలన్నారు. 2010 సదరం సర్టిఫికెట్లు వచ్చిన తర్వాత చాలామంది అనర్హులుగా ఉన్నటువంటి వాళ్లు 10, 20వేలు డబ్బులు ఇచ్చి సర్టిఫికెట్లు పొంది అలాంటి అనర్హులు అనేకమంది ఉద్యోగ అవకాశాలు పొంది అనుభవిస్తున్నారు వారిపై ఎలాంటి చర్యలు చేపడుతుందో చంద్రబాబు వివరించాలన్నారు. 100% ఉన్న వాళ్లకు 80% 80% ఉన్న వాళ్లకు 60 శాతం 40 మధ్యలో ఉన్న వికలాంగులకు వైకల్యమే లేదని డాక్టర్లు నిర్ధారించటం దీని వెనుక ప్రభుత్వం కుట్ర ఉందని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు .. ఎన్డీఏ కూటమి వచ్చిన తర్వాత ఆటో కార్మికులతో పాటు వికలాంగులు కూడా రోడ్లపాలు చేశారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే వికలాంగులతో ఐక్యమై పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

రాజంపేటను జిల్లా కేంద్రంగా చేయాలి : పోతు గుంట రమేష్ నాయుడు

విశాలాంధ్ర -రాజంపేట : గత ఎన్నికల ప్రచారంలో భాగంగా క్రూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాజంపేటను జిల్లా కేంద్రంగా చేస్తానని సీఎం ఎన్నికలలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నంద్యాల జిల్లా ఇన్చార్జ్ పోతు గుంట రమేష్ నాయుడు అన్నారు. మంగళవారం రాజంపేట పట్టణంలోని బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జిల్లాల విభజన అస్తవ్యస్తంగా చేసిన కారణంగా అనేకమంది ఇబ్బందులు పడుతున్నారన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని బిజెపి డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ, పట్టణ అధ్యక్షులు వివి రమణ, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎమ్.రమణయ్య పట్టణ ప్రధాన కార్యదర్శి ఎం. గిరీష్, పట్టణ ఉపాధ్యక్షులు రమణారెడ్డి,బిజెపి నాయకులు పెంచలయ్య,పట్టణ ప్రధాన కార్యదర్శి పెనుగొండ రమణ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు

విశాలాంధ్ర - బద్వేలు : నేడు వినాయక చవితి సందర్భంగా మంగళవారం సాయంత్రం పట్టణ పరిసర ప్రాంతాలకు వాహనాలలో గణనాధుని పలు రకాల బ్యాండ్ మేళా తాళాలతో తీసుకువెళ్లడం జరిగింది. ప్రజలకు వాహనాలకు ఎక్కడ ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా సీఐ లింగప్ప తమ పోలీస్ సిబ్బంది ద్వారా నాలుగు రోడ్ల కూడలిలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసి ప్రజలకు ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవడం వలన వాహనదారులు సజావుగా గణనాధుని వాహనాలలో తీసుకు వెళ్లారు.

చిన్నపిల్లలకు నాణ్యమైన పోషకాహారాన్ని అందించండి

విశాలాంధ్ర-వాల్మీకిపురం : అంగన్వాడీ కేంద్రాలలో (ప్రీస్కూల్స్) చిన్నపిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలని మండల ప్రత్యేకాధికారి లక్ష్మిప్రసన్న అన్నారు. మంగళవారం పట్టణంలోని నాయక్ వీధిలోని అంగన్వాడీ కేంద్రాన్ని ఈఓ ఆర్ డి సుధాకర్రెడ్డితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందిస్తున్నారా లేదా, పౌష్టికాహార పంపిణీ నమోదు రికార్డులను ఆమె పరిశీలించారు. అనంతరం పిల్లలకు పాఠాలు చెప్పారు. అంగన్వాడీ టీచర్లు పిల్లలపట్ల బాధ్యతతో నడుచుకోవాలని సూచించారు ఆయాలు సైతం పిల్లల రక్షణపట్ల బాధ్యతతో వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు భూకైలేశ్వరి, దేవసేన, సంపూర్ణ, సహాయకురాలు నసిమున్నిసా పాల్గొన్నారు.

వినాయక చవితి పండుగను సామరస్యంగా జరుపుకోండి

విశాలాంధ్ర-పెద్ద తిప్ప సముద్రం: మండలంలోని ప్రజలు వినాయక చవితి పండుగను సామరస్యంగా జరుపుకోవాలని ఎస్సై హరిహర ప్రసాద్ అన్నాడు. తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ శ్రీ రాములు నాయక్ అధ్యక్షతన అధికారుల సమావేశం జరిగింది. ఎస్సై హరిహర ప్రసాద్ మాట్లాడుతూ గ్రామాలలో వినాయక చవితి పండుగ సందర్భంగా విగ్రహాల ఏర్పాటుకు పోలీసులు అనుమతి తీసుకోవాలని కోరాడు. వినాయక మండపాల వద్ద లౌడ్ స్పీకర్లు తక్కువ సౌండ్ తో ఏర్పాటు చేసుకోవాలన్నారు. రాత్రి పది గంటలు దాటిన తర్వాత లోడ్ స్పీకర్ ను బందు చేయాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలు పంపిణీ

విశాలాంధ్ర -యర్రగుంట్ల : స్థానిక నగర పంచాయతీ పరిధిలో 101 మట్టి గణపతి విగ్రహాలను, మొక్కలను మంగళవారం మల్లు ఫౌండేషన్, మన ఊరి కోసం టీం ఉచితంగా పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన సున్నపురాళ్లపల్లె సహకార పరపతి సంఘం అధ్యక్షులు మల్లు గోపాల్ రెడ్డి మాట్లాడుతూ మండపాల్లో మట్టి గణపతులను ఉంచి పూజలు చేయాలని కోరారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను వినియోగించడం ద్వారా పర్యావరణానికి ముప్పు ఏర్పడుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మల్లు రంగారెడ్డి, ఎస్ నరసింహారెడ్డి పలువురు పాల్గొన్నారు.

కలికిరి 400/220కె వి సబ్ స్టేషన్ నందు Highly SKILLED (టెలికాం) పోస్ట్ OC (W) - 1 ఖాళీ ఉన్నది. డిప్లొమా (ECE) /B. Tech (ECE) అర్హత ఉన్న వారు వారం రోజుల లోపు ఈ క్రింది నెంబర్ కు సర్టిఫికెట్లతో సంప్రదించవలెను.
బి. శ్రీదేవి 9177738915

పాపాగ్ని నదిలో నిమజ్జనం నిషేధం: ఈవో వెంకటసుబ్బయ్య

విశాలాంధ్ర-వేంపల్లి : గండి క్షేత్రం సమీపంలోని పాపాగ్ని నదిలో నిమజ్జన వేడుకలను నిషేధించినట్లు ఈవో వెంకట సుబ్బయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం నుంచి గణేష్ ఉత్సవాలు ప్రారంభం కానున్నాయన్నారు. ఈ వేడుకలలో భాగంగా ప్రతి ఏటా చాలామంది భక్తులు పాపాగ్ని నదిలో నిమజ్జన వేడుకలు నిర్వహించే వారన్నారు. అయితే ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల కారణంగా అలాగే పాపాగ్ని నదికి ఎగువన బలమైన వర్షాలు లేకపోవడంతో నది నిర్జన స్థలాన్ని తలపిస్తోందన్నారు. అరకొర నీటిలో నిమజ్జనం చేయడం వల్ల కాలుష్య ప్రభావం ఎక్కువ అవుతుందన్నారు. ఈ విషయాన్ని గ్రహించి పాపాగ్ని నదిలో నిమజ్జనం చేయవద్దని ఆయన భక్తులకు విజ్ఞప్తి చేశారు.

మట్టి వినాయక ప్రతిమల పంపిణీ

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లి వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం వినాయక చవితి సందర్భంగా ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఎస్ నాగేంద్ర, స్నేహిత అమృత హస్తం అధ్యక్షులు మేమ్మల రాజు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను ఉపయోగించటం వలన కలిగే నీటి, వాయు కాలుష్యాలు, తద్వారా కలిగే నష్టాలను వివరించారు. దాదాపు 60 విగ్రహాలను సమీప ప్రజలకు, విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఎం ఓబుల్ రెడ్డి, డాక్టర్ సి మల్లేశ్వరమ్మ, అధ్యాపకులు కిరణ్మయి,నాగలక్ష్మి దేవి, శ్రీకాంత్ రెడ్డి షఫీద్దీన్, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

భర్త వేధింపులతో ఆత్మహత్యా యత్నం

విశాలాంధ్ర- మదనపల్లె : భర్త వేధింపులు భరించలేని భార్య పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. ఈ సంఘటన మంగళవారం కురబలకోట మండలంలో జరిగింది. పోలీసుల కథనం మేరకు.. మండలంలోని అంగళ్లు కు చెందిన ఎం. బాలరాజు, భార్య వరలక్ష్మి(18) పై అనుమానం పెంచుకొన్నాడు. మద్యం తాగొచ్చి రోజు భార్యను వేధింపులకు గురిచేస్తున్నాడు. దీంతో భర్త వేధింపులు భరించలేని వరలక్ష్మి పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే బాధితురాలిని మదనపల్లె జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కాగా నెల రోజుల క్రితం ఈమె తమ్ముడు విషం తాగి చనిపోయాడు. ఇంకా ఆ షాక్‌లోనే ఉన్న కుటుంబ సభ్యులకు వరలక్ష్మి ఆత్మహత్యా యత్నం వారిని మరింత భయాందోళనకు గురిచేస్తోంది. ముదివేడు పోలీసులు విచారిస్తున్నారు.

పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్‌పై నిర్లక్ష్యం..ప్రయివేటు కార్పొరేట్లకు అందలం : సాంబశివ

విశాలాంధ్ర-మదనపల్లె: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్‌ను నిర్లక్ష్యం చేస్తూ ప్రయివేటు కార్పొరేట్లకు అప్పగిస్తోందని,రోడ్డు భద్రతా పేరిట అన్యాయంగా జరిమానాలు నిందిస్తున్నారని,డ్రైవర్లను ఉబర్,ఓలా,ర్యాపిడో వంటి యాప్‌ఉ ఆధారిత కంపెనీలు దోచుకుంటున్నాయని,పోరాటాలు తోనే రవాణా కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతాయని,ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రభుత్వం ప్రజా రవాణాను సంక్షోభంలోకి నెడుతోందన్నారు. బస్సులు, లారీలు నడిపే డ్రైవర్లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, డీజిల్ ధరలు నిరంతరం పెరుగుతుండడంతో జీవనాధారం కష్టతరమవు తోందని పేర్కొన్నారు. రోడ్డ భద్రత పేరిట అన్యాయంగా జరిమానాలు విధిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్రైవర్లను ఉబర్, ఓలా, ర్యాపిడో వంటి యాప్ ఆధారిత కంపెనీలు తీవ్రంగా దోచుకుంటున్నాయన్నారు. ఇటువంటి కార్పొరేట్ అనుకూల చర్యలతో ట్రాన్స్‌పోర్ట్ రంగం కుదేలు అవడంతో పాటు ఆ రంగంలో పని చేస్తున్న డ్రైవర్లు, ఆపరేటర్లు, ఆటో రంగ కార్మికుల బతుకులు ఛిద్రం అవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వం కార్మిక హక్కులను నిర్వీర్యం చేస్తూ, లేబర్ కోడ్స్ పేరుతో లైసెన్సులు రద్దు చేసి, కార్పొరేట్లకు లాభం చేకూరుస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో మహిళలకు ఫ్రీ బస్ పథకం పేరుతో నష్టపోతున్న ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని, జిల్లాలో స్థానికంగా ఉన్న ఆర్టీవో కార్యాలయంలోనే యదావిధిగా ఎఫ్ సి సేవలు కొనసాగించేలా కోరారు.సమస్యలు పరిష్కారం కొరకు అన్ని రంగాల డ్రైవర్లు, ఇతర వర్కర్స్ ఐక్యంగా పోరాడదామని తెలిపారు.

మిట్స్‌లో మట్టి వినాయక విగ్రహాల తయారీ పోటీలు

విశాలాంధ్ర-మదనపల్లె: మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీలోని మిట్స్ సోషల్ రెస్పాన్సిబుల్ క్లబ్ ఆధ్వర్యంలో యూనివర్సిటీ ప్రాంగణంలో వినాయకచవితి సందర్భంగా మట్టి వినాయక విగ్రహాల తయారీ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి. యువరాజ్ మాట్లాడుతూ, వినాయక చవితి హిందువులు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే పండుగ అని, కానీ ఇటీవలి కాలంలో రసాయనాలను ఉపయోగించి తయారయ్యే విగ్రహాలు పర్యావరణానికి తీవ్ర హాని కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. అవి నీటిని, వాతావరణాన్ని కలుషితం చేస్తాయని, అందువల్ల ప్రతి ఒక్కరూ మట్టి వినాయకుడినే పూజించాలన్నారు. విద్యార్థులు తయారుచేసిన మట్టి విగ్రహాలను పరిశీలించిన అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కో-ఆర్డినేటర్ డాక్టర్ రెడ్డి హేమంత, శాయిజ్ అహమ్మద్, గణితశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ రమేష్ రెడ్డి, ఈఈఈ విభాగాధిపతి డాక్టర్ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

హైవేలో కలికిరి పట్టణానికి బస్ స్టాప్ లేక ప్రజల ఇబ్బందులు

విశాలాంధ్ర-కలికిరి :హైవేలో కలికిరి పట్టణానికి బస్ స్టాప్ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్ర వైసీపీ ఎస్సీ సెల్ కార్యదర్శి వి.హరి తెలియజేశారు. నేషనల్ హైవే అథారిటీ, కలికిరి పట్టణానికి రవాణా శాఖ కలికిరికి సరైన బస్ స్టాప్ సూచికను కానీ ఫ్లై ఓవర్ బ్రిడ్జిలో లింకు లేకుండా పోవడం చాలా దారుణమన్నారు. కలికిరి పట్టణం దాదాపు 20 సంవత్సరాల నుండి దినదినాభి వృద్ధి చెందుతోంది. విద్యాసంస్థలు పోలీస్ శాఖ శిక్షణ సంస్థలు వివిధ రకాల కళాశాలలో అత్యధిక జనాభా కలిగి ఉన్నారు. కావున నేషనల్ హైవే వారు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే రాయచోటి పుంగనూరు పీలేరు మదనపల్లికి సెంటర్లలో కలికిరి పట్టణం ఉంది. కలికిరి నుంచి తిరుపతి రోడ్డుకు పోవాలంటే దాదాపు 5 కిలోమీటర్లు పోయినతర్వాత హైవేలు కలవడం మదనపల్లి రోడ్డుకు పోవాలంటే దాదాపు నాలుగు కిలోమీటర్లు తర్వాత కలవడం జరుగుతుంది. దీనివల్ల ప్రజలు ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. అందులోనూ సూచిక బోర్డు లేకపోవడం కొత్తవారికి తికమకగా ఉంది .కిలోమీటర్ ముందుకు సాగి పోయి తిరిగి రావడానికి గమ్యాలు సూచికలు లేక ఇబ్బంది పడుతున్నారు. ప్రయాణికులకు మాత్రం బస్ స్టాప్ లేకుండా చేసి బస్సులో ప్రయాణం చేసే ప్రయాణికులు ఎక్కడ దిగాలో ఎక్కడ ఎక్కాలో తెలియని పరిస్థితి వుంది. కావున నేషనల్ హైవే వారు వెంటనే స్పందించి ప్రయాణికుల ఇబ్బందులు గమనించి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

నిమజ్జన వేడుకలకు నీరు పుష్కలం

విశాలాంధ్ర-తొండూరు: ఈ దఫా కూడా నిమజ్జన వేడుకలకు నీరు పుష్కలంగా ఉంది. మొగమూరు వాడు ముస్తాబైంది. వినాయక చవితి వేడుకల కార్యక్రమంలో భాగంగా జీవిత సత్యాన్ని ప్రతిబింబించే ఘట్టం నిమజ్జనం అంటారు. అయితే ఇక్కడ ఎటువంటి ప్రమాదం జరగకుండా జాగ్రత్తలు తీసుకోనున్నట్లు పోలీసులు వెల్లడించారు.

ఆధ్యాత్మిక అర్థం :

నిమజ్జనం అంటే మట్టితో చేసిన విగ్రహాన్ని తిరిగి ప్రకృతిలో కలపడం. ఇది సృష్టి-లయం తత్వానికి సంకేతం. "యదా ఆగమనం తథా గమనం" అన్న సత్యాన్ని గుర్తు చేస్తుంది. జననమూలయమూ అని వార్యాలు, మనిషి కూడా ఒక రోజు పరమాత్మలో కలవాలి అన్న భావాన్ని ఈ ఆచారం భక్తులకు తెలియజేస్తుంది. అదేవిధంగా, విగ్రహ నిమజ్జనం విరక్తి, త్యాగం అనే భావనలను ప్రతిబింబిస్తుంది. గణపతిని ఇంటికి ఆహ్వానించినట్టే, పూజలు చేసి సత్కరించినట్టే, సమయానుకూలంగా వీడ్కోలు పలకడం కూడా జీవన ధర్మమే అన్న సూత్రాన్ని మనం అర్థం చేసుకోవాలి.

సామాజిక సందేశం :

గణేష్ నిమజ్జనం సమాజంలో ఐక్యతను పెంచుతుంది. ప్రజలు కుల, మత, వర్గ భేదాలు మరిచి ఒకే ఉత్సవంలో కలిసి పోతారు. ఇది సామాజిక ఐకమత్యానికి చిహ్నం. ఇక శాస్త్రీయ దృక్కోణంలో మట్టితో చేసిన విగ్రహాలను నీటిలో కలపడం ద్వారా ప్రకృతితో మమేకం కావడం, పర్యావరణ సమతుల్యతను కాపాడడం కూడా జరుగుతుంది.

మానవత్వం పరిమళించిన మహామనీషి మదర్ థెరిసా : డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: మానవత్వం పరిమళించిన మహా మనీషి మదర్ తెరిసా అని రాజ్యసభ మాజీ సభ్యులు డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి కొనియాడారు. మంగళవారం వేంపల్లి లో భారతరత్న ,నోబెల్ బహుమతి గ్రహీత స్వర్గీయ మదర్ తెరిసా 115వ జయంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రార్థించే పెదాల కన్నా సేవ చేసే చేతులు మిన్న అని మదర్ తెరిసా నిరూపించారన్నారు. కుష్టు రోగులకు శాంతినగర్ కాలనీ ,భిక్షగాళ్లకు ,దేశదిమ్మర్లకు ప్రేమ నివాస్, అనాధశిశువులకు శిశు సదన్ లు నిర్మించి దరిద్ర నారాయణులలో,అనాథల్లో భగవంతుని దర్శించిన మదర్ తెరిసా జీవితం అందరికీ ఆదర్శం ,అనుసరణీయం, స్ఫూర్తిదాయకం, మార్గదర్శకం అని తులసి రెడ్డి శ్లాఘించారు. కార్యక్రమంలో పులివెందుల ఇన్‌ఛార్జి ధ్రువకుమార్‌రెడ్డి, పులివెందుల వేంపల్లి మండల శాఖ అధ్యక్షులు రామకృష్ణ, చక్రాయపేట మండల శాఖ అధ్యక్షులు రామాంజనేయరెడ్డి ,వేముల మండల శాఖ అధ్యక్షులు వెంకటేశు, అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, నాగరాజు, ఐచర్ రమణ పాల్గొన్నారు.

సమాజ సేవకు జీవితాన్ని అంకితం చేసిన మదర్ థెరిస్సా

విశాలాంధ్ర-రాయచోటి:మదర్ తెరిసా తన జీవితాన్ని సమాజ సేవకు ప్రార్థించే పెదవుల కంటే సాయం చేసే చేతులు మిన్న అనే నినాదంతో అంకితం చేశారని రాయచోటి పట్టణం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కుళ్లాయప్ప కొనియాడారు. రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం మదర్ తెరిసా 115వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ డైరెక్టర్ డా. ఎం.సుధాకర్ రెడ్డి, రాయచోటి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కుల్లాయప్ప, లయన్స్ క్లబ్ రీజినల్ చైర్మన్ మహమ్మద్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు శ్యామ్, ప్రిన్సిపాల్, అధ్యాపకులు కలిసి మదర్ తెరిసా చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. వి.బాలాజీ, వైస్ ప్రిన్సిపాల్ డా. వి.వెంకటరమణ, లయన్స్ క్లబ్ సభ్యులు, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ కె.రెడ్డయ్య, విభాగాధిపతులు, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

మానవతా సంస్థ మట్టి విగ్రహాల పంపిణీ

విశాలాంధ్ర - సుండుపల్లె : మానవతా సంస్థ ఆధ్వర్యంలో రాయచోటి ప్రతిభా సంస్థల అధినేత శివ గంగిరెడ్డి సహకారంతో మండల ప్రజలకు ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మానవతా సీనియర్ డైరెక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి,ఉమ్మడి కడప జిల్లా ఆర్థిక కార్యదర్శి హరికుమార్,నరసింహ, గణపతి, ప్రకాష్ నాయక్, భీమ్లా నాయక్,నటేష్ కుమార్,సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

పి-4కు రూ.3 లక్షలు అందజేత

విశాలాంధ్ర-యర్రగుంట్ల : రాష్ట్ర ప్రభుత్వం పేదరిక నిర్మూలనే లక్ష్యంగా తాజాగా పి4 (పబ్లిక్-ప్రైవేట్- పీపుల్-పార్టనర్ షిప్) పేరిట చేపట్టిన కార్యక్రమానికి మండల పరిధిలోని ఇల్లూరు గ్రామానికి చెందిన తిప్పలూరు సహకార పరపతి సంఘం చైర్మన్ బంగారు మునిరెడ్డి తనవంతుగా రూ. 3 లక్షల విలువైన చెక్కును మంగళవారం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆదినారాయణ రెడ్డి, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి భూపేష్ రెడ్డి లకు అందజేశారు. ఈ సందర్భంగా నేతలు బంగారు రెడ్డిని అభినందించారు. ప్రతి ఒక్కరూ తమవంతుగా డబ్బే కాకుండా ఇతర మార్గాలలో సహాయం అందించి పేదలకు అండగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బంగారు రెడ్డి తనయుడు మునికుమార్ రెడ్డి కూడా పాల్గొన్నారు.

కొలువుదీరనున్న గణనాథులు

విశాలాంధ్ర-గాలివీడు : గణేశ్ నవరాత్రులకు గ్రామాలు ముస్తాబయ్యాయి. బుధవారం వినాయక చవితిని పురస్కరించుకోని మండలవ్యాప్తంగా గణనాథులు కొలువుదీంనున్నారు. ఇప్పటికే గణేశ్ మండలి కమిటీల ఆధ్వర్యంలో మండపాలను సిద్ధం చేశారు. మండపాలను అలంకరించి, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు. వివిధ ఆకృతుల్లో చేపట్టిన నిర్మాణాలతో మండపాలు ఆకట్టుకుంటున్నాయి. మంగళవారం ఉదయం నుంచే భారీ విగ్రహాలను కొనుగోలు చేసి వాహనాల్లో మండపాలకు తరలించారు. నేడు ఉదయం చవితి పూజలు నిర్వహించి నవరాత్రి ఉత్సవాలను ప్రారంభిస్తారు. నవరాత్రులను పురస్కరించుకుని మార్కెట్లో సందడి వాతావరణం నెలకొంది. పర్యావరణంపై ప్రజల్లో చైతన్యం పెరిగిన నేపథ్యంలో చాలా మంది మట్టి గణపతులను ప్రతిష్ఠించేందుకు ఉత్సాహం చూపించడం విశేషం.

ఎయిడ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర- మదనపల్లె :ఎయిడ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని జైలర్ లక్ష్మణరావు తెలిపారు. మంగళవారం స్థానిక జైలు నందు ఆర్ఆర్ఎస్ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మండలి ఆదేశాల మేరకు రిమాండ్ ఖైదీలకు హెచ్ఐవి, ఎయిడ్స్, టీబీ గురించి అవగాహన కల్పించారు. అనంతరం అందరికీ రక్త పరీక్షలు నిర్వహించారు. అనంతరం జైలర్ జైలర్ లక్ష్మణ్ రావుతో కలిసి పోస్టర్లను ఆవిష్కరించి, కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జైలర్ లక్ష్మణ్ రావు మాట్లాడుతూ సత్ప్రవర్తన కలిగి, హెచ్ఐవి గురించి అవగాహన కలిగి, కుటుంబ సభ్యులకు కూడా అవగాహన కల్పించాలన్నారు.

దొంకుపల్లిని ముంపు గ్రామంగా ప్రకటించాలి

విశాలాంధ్ర- కొండాపురం : మండలం లోని దొంకుపల్లి గ్రామం ను ముంపు గ్రామం గా ప్రకటించాలని కోరుతూ గ్రామస్థులు ఏళ్ల తరబడి అధికారులు, గత పాలకులకు ఎన్నో సార్లు మొరపెట్టుకున్నారు. ఐనప్పటికి ప్రభుత్వాలు స్పందించక పోవడం తో గ్రామ ప్రజలు ఏళ్ల తరబడి ఎన్నో కష్టాలు ఎదుర్కొంటున్నారు.ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రావడం తో ప్రభుత్వ విప్ ఆదినారాయణ రెడ్డి దృష్టికి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ లావనూరు నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్థులు తీసుకెళ్లడం తో పాటు జిల్లా కలెక్టర్ కు విన్నవించుకున్నారు. ఈ విషయం పై మంగళవారం జిల్లా కలెక్టర్ చెరుకూరు శ్రీధర్, ప్రభుత్వ విప్ ఆదినారాయణ రెడ్డి, జిల్లా పోలీస్ అధికారి అశోక్ కుమార్,తెలుగుదేశం పార్టీ జమ్మలమడుగు ఇంచార్జ్ భూపేష్ రెడ్డి, జమ్మలమడుగు రెవిన్యూ డివిజన్ అధికారి సాయి శ్రీ, ఎమ్మెల్యే సోదరుడు కొండాపురం మండల ఇంచార్జ్ శివనారాయణ రెడ్డి లు గ్రామం లో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ తిమ్మాపురం చెరువు నిండిన ప్రతి సారి గ్రామం చుట్టూ నీరు చేరడంతో విష సర్పాలు, దోమలు, పురుగులు ఇళ్ల లోకి వస్తుండడంతో పిల్లలు, వృద్ధులతో నరకాయతన అనుభవిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామం నుండి పనుల నిమిత్తం బయటికి వెళ్ళడానికి కానీ, ఎవరికైనా ఆరోగ్య సమస్యలు వచ్చిన ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించి ఇళ్లకు నష్టపరిహారం తో పాటు పునరావాసం ప్యాకేజీ, పునరావాస కాలనీ ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గురప్ప, తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ నాగేశ్వర రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ నారాయణ రెడ్డి,రమేష్ రెడ్డి, బాబుల్ రెడ్డి, శంకర్ రెడ్డి,రెవిన్యూ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మానవత్వానికి మరోపేరు మదర్ థెరీస్సా

విశాలాంధ్ర- మదనపల్లె : మానవత్వానికి మరోపేరు మదర్ థెరీసా అని చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థల జనరల్ సెక్రటరీ ఎ కవితారాణి అన్నారు. మంగళవారం మదర్ థెరిసా 115వ జయంతి వేడుకలను సంస్థనందు ఘనంగా నిర్వహించి, ఆమె చిత్రపటం వద్ద ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కవితారాణి మాట్లాడుతూ ప్రతి మనిషికి మరణం ఉంటుంది గానీ, మానవత్వానికి మరణం ఉండదన్నారు. ఆ మానవత్వమే మన మదర్ థెరీసా అని, ఆమె ఎప్పుడూ మనలాంటి ఎంతోమందికి స్ఫూర్తిదాయకమన్నారు.ఎంతోమంది పేదవారి ఆకలి తీర్చి, విద్యాబుద్ధులు నేర్పి ప్రపంచమే మెచ్చిన అమ్మగా కీర్తి గడించారన్నారు. వ్యవస్థాపక అధ్యక్షులు ఎంపీ ఆనందన్ మాట్లాడుతూ ఓపిక, సహనం, వినయం, విధేయత, నిజాయితీ, నిబద్ధత కలిగిన జీవితాన్ని అనుసరించాలని, ఇవన్నీ కలగలిసిన ఏకైక వ్యక్తి మదర్ థెరిసా అన్నారు. గత 22ఏళ్లుగా సేవా మార్గంలో నడుస్తున్న చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థకు మదర్ థెరీసా స్ఫూర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ డాక్టర్ జి వి ఎస్ బాబు, కోశాధికారి పట్నం గిరిజమ్మాల్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఏ. కృష్ణచరణ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వృద్ధులు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయుడు పాత్ర పోషించిన ఎమ్మెల్యే షాజహాన్ భాష

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ భాష మంగళవారం వెల్ఫేర్ సెక్రటరీలతో సమీక్ష నిర్వహించారు. సచివాలయ పరిధిలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల వివరాలు డ్రాప్ అవుట్స్ విద్యార్థుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రెండు గంటల పాటు నిర్వహించిన సమీక్షా సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని 75 మంది వెల్ఫేర్ లు పాల్గొన్నారు. ప్రధాన ఉపాధ్యాయుడు పాత్ర పోషిస్తూ ఎమ్మెల్యే విద్యార్థుల వివరాలు ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజు స్ట్రక్చర్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ కమిషనర్ ప్రమీల, మేనేజర్ మనోహర్, ఎంఈఓ ప్రభాకర్ రెడ్డి, ఎంపీడీవో మస్తాన్ వల్లి, సమావేశంలో వెల్ఫేర్ సెక్రటరీలకు సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి సచివాలయ పరిధిలో పనిచేసే వెల్ఫేర్ సెక్రెటరీ తన పరిధిలో ఉన్న పాఠశాలల వివరాలు, విద్యార్థుల వివరాలు, డ్రాప్అవుట్స్ వివరాలు తెలుసుకొని పేరెంట్స్ మీటింగ్ లు నిర్వహించి విద్యార్థులలో విద్య యొక్క అవసరాన్ని గుర్తుచేసి పాఠశాల వైపు వచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతివారం నిర్వహించే ఈ సమీక్ష సమావేశంలో విధిగా సెక్రటరీలు పాల్గొని విద్యా విధానాలలో మార్పులు తీసుకొచ్చేందుకు సహకరించాలని కోరారు, మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ ఎలా జరుగుతుందో పరిశీలించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో సచివాలయ వెల్ఫేర్ సెక్రటరీలో పాల్గొన్నారు.

గంజాయి మొక్కలు తొలగింపు : వ్యక్తిపై కేసు నమోదు

విశాలాంధ్ర - సుండుపల్లె : మండల పరిధిలోని మాచిరెడ్డి గారిపల్లె పంచాయతీ ఆరోగ్య పురం బిడికి చెందిన మూడే సుబ్బరామ నాయక్ తన ఇంటి పరిసరాలలో గంజాయి మొక్కలను పెంచుతున్నడన్నా విశ్వసనీయ సమాచారంతో అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, రాయచోటి డిఎస్పి ఎమ్ ఆర్ కృష్ణ మోహన్,ల ఆదేశాల మేరకు రాయచోటి రూరల్ సీఐ వరప్రసాద్ ఎస్సై ముత్యాల శ్రీనివాసులు, ఎక్స్చేంజ్ అధికారులతో పాటు మండల రెవెన్యూ అధికారులతో వెళ్లి మూడే సుబ్బు రామనాయక్ ఇంటి పరిసరాలలో పెంచుకుంటున్న సుమారు10 గంజాయి మొక్కలను సమూలంగా తొలగించి ఆ వ్యక్తిపై కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ముత్యాల శ్రీనివాసులు తెలిపారు.

మట్టి గణపతి విగ్రహాలను పూజించండి :ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్

విశాలాంధ్ర-చెన్నూరు : పర్యావరణ పరిరక్షణపై ప్రతి ఒక్కరూ మట్టి గణపతి విగ్రహాలను పూజించాలని ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ తెలిపారు. మంగళ వారం ఆయన చెన్నూరులో విలేకరులతో మాట్లాడుతూ మట్టి గణపతిలను పూజించడం సాంప్రదాయంతో పాటు శ్రేయస్కరం అన్నారు. ప్లాస్టిక్ ఇతర రసాణాలతో కూడిన గణపతి విగ్రహాలను పూజించిన అనంతరం నీటిలో నిమజ్జనం చేసిన తర్వాత అవి నీటిలో కరగాక పోగా చెరువుల్లోని జీవజాతిపై తీవ్ర ప్రభావం చూపుతాయన్నారు. గణపతి నవరాత్రుల సందర్భంగా మండపాల సమీపంలో ప్లాస్టిక్ కవర్లు వినియోగించ కూడదన్నారు. అలాగే ప్రసాదాలు పానీయాలు లాంటివి ప్లాస్టిక్ కవర్లలో కాకుండా ప్రత్యామ్నాయ వస్తువులు ఏర్పాటు చేసుకోవాలన్నారు. పరిసరాలు పరిశుభ్రతకు అగాతం కలిగించకూడదన్నారు.

ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల ఉద్యమం బలోపేతం చేద్దాం : పీటీయం శివప్రసాద్

విశాలాంధ్ర-మదనపల్లె: దేశంలోని మెజారిటీ ప్రజలు లబ్ధిపొందుతున్న రిజర్వేషన్లకు, ప్రైవేట్ రంగం మంగళం పాడుతున్న నేపథ్యంలో, ప్రైవేట్ రంగంలో కూడా రిజర్వేషన్ల అమలు కోసం ఉద్యమం బలోపేతం చెయ్యాల్సిన సమయం ఆసన్నమైందని విడుదలై చిరుతైగల్ కట్చి (వీసీకే పార్టీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీటీయం శివప్రసాద్ స్పష్టం చేశారు. మంగళవారం స్థానికంగా గల ఒక ప్రైవేట్ అతిథిగృహంలో జరిగిన వీసీకే, బాస్ ముఖ్య ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2012లో ఎన్.ఆర్. మీనన్ కమిషన్ ప్రైవేట్ రంగం రిజర్వేషన్ల అమలుకు సిపార్సు చేసి, డ్రాఫ్ట్ బిల్లు కూడా రూపొందించడం జరిగిందని, దీన్ని వెంటనే పార్లమెంటులో అమోధించి, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల అమలుకు చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో వీసీకే, బాస్ నాయకులు ముత్యాల మోహన్, నీరుగట్టి రమణ, చాట్ల బయన్న, పెద్దపాలెం రవిశంకర్, తెట్టు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి సంక్షేమ పథకాలు అందరికీ అందాలి

రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జి చమర్తి జగన్ రాజు

రాజంపేట ఇన్చార్జికి దళిత నేతలు ఘన సన్మానం

విశాలాంధ్ర - రాజంపేట : రాజంపేట టీడీపీ కార్యాలయంలో రాజంపేట నియోజకవర్గం ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజును దృశ్యాలువా కప్పి గజమాలతో రాజంపేట దళిత టిడిపి నాయకులు కార్యకర్తలు సన్మానించారు. అనంతరం చమర్తి మాట్లాడుతూ ఎస్సీ కుటుంబాల్లో ఎంతోమంది వెనకబడి ఉంటారని వారికి ప్రభుత్వం అండగా ఉంటుంది. సీఎం నారా చంద్రబాబు పీ4 పథకం ద్వారా పేద కుటుంబాలను సామాన్య కుటుంబాలుగా తీర్చిదిద్దడమే కాకుండా యువతకు ఉపాధి అవకాశాలు గ్రామాల అభివృద్ధికి మౌలిక సదుపాయాలు కల్పించడం లో భాగంగా త్రాగునీరు, సిమెంట్ రోడ్లు, విద్య,ఉద్యోగ, అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా అడుగులు వేస్తోందని చమర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి మంద శ్రీనివాసులు గారి ఆధ్వర్యంలో జడ శివ, టిడిపి నాయకులు రామ్మోహన్, సూర్య పల్లి మురళీధర్, జడ మధు, కట్ట సునీల్, ప్రకాష్, రామయ్య, పలువురు యువ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏనుగు మల్లమ్మ దేవాలయానికి కాంపౌండ్ నిర్మిస్తున్న దాతబిల్డర్ శివారెడ్డి

విశాలాంధ్ర-బి.కొత్తకోట : మండలంలోని ప్రముఖ పర్యాటక కేంద్రమైన హార్సిలీ హిల్స్‌లో ఏనుగు మల్లమ్మ దేవాలయం చుట్టూ ఎంతోకాలంగా ప్రహరి గోడ లేక ఇబ్బందిగా మారింది ఈ నేపథ్యంలో అనంతపూర్ చెందిన బిల్డర్ శివారెడ్డి ప్రతి సంవత్సరం హిల్స్ కు వచ్చి సేద తీరి ఏనుగు మల్లమ్మ దేవాలయం కి వెళ్లి దర్శనం చేసుకునేవారు .ఆయన దేవాలయం ని క్షుణ్ణంగా పరిశీలించి దేవాలయం కు చుట్టుపక్కల ప్రహరీ గోడ నా సొంత నిధులతో ఏర్పాటు చేస్తానని దేవాలయ ధర్మకర్తలకు తెలియజేశారు చెప్పిన మాట ప్రకారం ఎంత ఖర్చైనా దేవాలయ ప్రహరి గోడ నిర్మిస్తున్నారు ఇదే కాకుండా ఆర్చ్ కి సిమెంట్ పంపిణీ చేస్తానని తెలియజేశారు. దేవాలయం కు ప్రహరీ గోడ నిర్మించడంతో దాత బిల్డర్ శివారెడ్డి కి ఆలయ ధర్మకర్త మదనమోహన్ రెడ్డి రాజారెడ్డి హిల్స్ ప్రజలు పర్యాటకులు అమ్మవారి భక్తులు కృతజ్ఞతలు తెలిపారు.

నిరుపేదలకు సీఎం సహాయ నిధి ఒక వరం :చమర్తి

విశాలాంధ్ర-రాజంపేట : బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి వరం లాంటిదని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. మంగళవారం రాజంపేట టిడిపి కార్యాలయంలో పలువురి నిరుపేద బాధిత కుటుంబాలకు సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిరుపేద బాధిత కుటుంబాలు భరోసా అందిస్తామని, అలాగే సీఎం సహాయ నిధి బాధితులకు ఒక వరం లాంటిదన్నారు. కావున మన రాష్ట్ర సీఎం చంద్రబాబుకు, రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జి చమర్తి జగన్ రాజుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు, పట్టణ అధ్యక్షులు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు, మండల అధ్యక్షులు సుబ్బ నరసయ్య నాయుడు, అనసూయమ్మ పాల్గొన్నారు.

గణనాధుని ఆశీస్సులు : సీఐ కృష్ణారెడ్డి

విశాలాంధ్ర-చెన్నూరు : వినాయక చవితి సందర్భంగా చెన్నూరులోని లక్ష్మీనగర్లో కొలువైన గణనాధుని స్థానిక సీఐ కృష్ణారెడ్డి కాలనీ వాసుల కోరిక మేరకు గణనాధుని దర్శించుకున్నారు.అనంతరం సీఐ మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా యువకులు వినాయక మండపాలలోభక్తి పాటలు ఉండేలా చూసుకోవాలని ఎలాంటి అల్లర్లు జరగకుండా కమిటీ నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

జై జై గణేశా.. జై కొడతా గణేశా..

- నేడు వినాయక చవితి

విశాలాంధ్ర-పులివెందుల: జై జై గణేశా.. జై కొడతా గణేశా.. వరములివ్వు బుజ్జి గణేశా అన్న పాట వింటే వినాయక చవితి పర్వదినం గుర్తుకు వస్తుంది. భక్తుల మొర ఆలకించి ఆశీర్వదించేందుకు బుధవారం మండపాలలో కొలువుదీరనున్నాడు. భారతీయులు సరిపే అన్ని పండగల్లోనూ అత్యంత ప్రశక్తమైంది వినాయక చవితి. ఇది జీవ చైతన్యానికి సం యమనానికి సంకేతమని తాత్వికులు వ్యాఖ్యానిస్తారు. బాద్రపద శుద్ధ చవితి నాడు వినాయకుడు ఆవిర్భవించిన పవిత్ర దినం వినాయక చవితి పర్వదినం.

వినాయక జననం:

కైలాసంలో పార్వతీ దేవి శివుని రాక గురించి విని, చాలా సంతోషించి, తల స్నానం చేయటానికై నలుగు పెట్టుకుంటూ, ఆ నలుగుతో ఒక బాలుని రూపాన్ని తయారు చేసి, ఆ బొమ్మకు ప్రాణం పోసి ద్వారం వద్ద కాపలాగా ఉంచి, ఎవరినీ రానివ్వ వద్దని చెప్పింది. ఆ బాలుడు సాక్షాత్తూ పరమేశ్వరునే ఎదుర్కొని తల్లి ఆనతి నెర వేర్చాడు. ఆ ధిక్కారానికి కోపం వచ్చిన పరమశివుడు అతని శిరచ్ఛేదంగావించి లోపలికి వెళ్లాడు. అప్పటికే పార్వతీ దేవి స్నానం ముగించి చక్కగా అలంకరించుకుని, పతిదేవుని రాకకై ఎదురు చూస్తోంది. శివునికి ఎదురెల్లి ప్రియ సంభాషణలు చేస్తుండగా ద్వారం దగ్గర ఉన్న బాలుని విషయం వచ్చింది. శివుడు చేసిన పని విని ఎంతో దుఃఖించగా, శివుడు కూడా చింతించి, గజాసురుని శిరస్సును అతికించి ఆ బాలుని బ్రతికించాడు. అందువల్ల 'గజాననుడు'గా పేరు పొందాడు. అతని వాహనం అనిందుడనే ఎలుక. గజాననుడు తల్లిదండ్రులను భక్తి శ్రద్ధలతో కొలిచేవాడు. కొన్నాళ్లకు పార్వతీ పరమేశ్వరులకు కుమార స్వామి పుట్టాడు. అతని వాహనం నెమలి. అతను మహా బలశాలి.

ఉండ్రాళ్ల నైవేద్యం :

భాద్రపద మాసంలో జరుపుకునే వినాయక చవితి పర్వదినంలో గణనాధునికి ఉండ్రాళ్లు (కుడుములు) నైవేద్యంగా సమర్పించడం పురాతన ఆచారం. వ్యవసాయ ప్రధాన దేశంగా ఉన్న భారతదేశంలో ఈ వేడుక పంటలతో, రైతుల జీవన విధానంతో ముడిపడి ఉంది. ఈ సమయంలో ఖరీఫ్ పంటలు మధ్య దశలో ఉంటాయి. పంటలు సురక్షితంగా ఉండాలని, విఘ్నాలు తొలగాలని ప్రార్థిస్తూ రైతులు ఉండ్రాళ్లను వండేవారు. అప్పట్లో జొన్నల పిండితో ఉండ్రాళ్లను తయారు చేసి, ఆవిరి వేపడం వలన అవి ఇడ్లీ తరహాలో ఆరోగ్యకరమైన ఆహారంగా పరిగణించబడ్డాయి. అయితే, ఆధునిక కాలంలో ఈ సంప్రదాయంలో మార్పులు చోటు చేసుకున్నాయి. ఉండ్రాళ్ల స్థానంలో తిరుపతి లడ్డూలను నైవేద్యంగా సమర్పించే అలవాటు పెరుగుతోంది. దీంతో ప్రాచీన ఆచారాలు, ఆరోగ్యకరమైన ఆహారపు సంప్రదాయాలు క్రమంగా మరుగున పడుతున్నాయని పెద్దలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భక్తులు మాత్రం గణనాధుని ప్రసన్నం చేసుకోవడానికి ఏ నైవేద్యమైనా సమర్పించినా భక్తిభావమే ముఖ్యమని భావిస్తున్నారు.

చెరకుగడల ప్రత్యేకత:

చెరకు తీపితనానికి ప్రతీక. జీవితం ఎన్ని కష్టాల మధ్య సాగినా చివరికి తీయని ఫలితం వస్తుందని సూచిస్తుంది. చెరకు గడలతో ధైర్యం, ఓర్పు, శ్రద్ధ అనే మూడు గుణాలను సూచిస్తారు. చెరకు అంతర్గతంగా తీపిగా ఉంటుంది. మనిషి హృదయం కూడా ప్రేమ, దయ, మానవత్వంతో తీయగా ఉండాలని వినాయకుని దగ్గర చెబుతారు. పొడవైన చెరకు ఆరోగ్య దీర్ఘాయుష్షుకు సంకేతం.

వెలగకా యల విశిష్టత :వెలగకాయ గట్టి పై పొర, లోపల మృదువైన గుజ్జు కలిగి ఉంటుంది. ఇది మనిషి స్వభావానికి ప్రతీక. బయట కఠినంగా కనిపించినా, లోపల మృదుత్వం, మాధుర్యం ఉండాలని సూచిస్తుంది. వెలగకాయ విధి, సహనం, ఆత్మశుద్ధికి సంకేతం. గట్టి చెక్కలాంటిది ఉన్నా, లోపల పోషక విలువలు నిండినట్లే, మనిషి అంతర్గతంగా ఆధ్యాత్మికతను పెంచుకోవాలని సూచిస్తుంది. హిందూ సంప్రదాయంలో వెలగకాయను "ఋషి ఫలం" అని పిలుస్తారు. ఇది త్రిమూర్తుల ప్రసన్నతకు ప్రతీక. చెరకు గడలు మన జీవితంలో తీపి ఫలితం వచ్చేలా కష్టపడి పనిచేయమని నేర్పుతాయి. వెలగకాయలు మనిషి బాహ్య కఠినత్వం కన్నా అంతర్గత మాధుర్యాన్ని కాపాడుకోవాలని సూచిస్తాయి. ఇవి రెండూ కలిపి వినాయకుని వద్ద ఉంచడం అంటే 'ఆరోగ్యం, ఐశ్వర్యం, సహనం, మాధుర్యం కలగాలి" అనే శుభాశయం.

రాజంపేటను జిల్లా కేంద్రంగా చేయాలి

సీఎం ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి

విశాలాంధ్ర -రాజంపేట: ఎన్నికల హామీలో భాగంగా సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ.. రాజంపేట పార్లమెంట్ను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని జేఏసీ నాయకులు పూల భాస్కర్ అన్నారు. సోమవారం రాజంపేట జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో గతంలో ప్రతిపక్ష నేతగా ప్రచారంలో భాగంగా ప్రస్తుతం సీఎంచంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాజంపేట ను ప్రజల ముందు భారీ బహిరంగ సభలో కేరింతలు కొడుతూ ప్రజలను ఉత్తేజపరుస్తూ, రాజంపేటను ఎవరికి ఇబ్బంది లేకుండా జిల్లా కేంద్రం ప్రకటిస్తానని చెప్పి హామీ ఇవ్వడం జరిగింది, రాజంపేటలో భారీ బహిరంగ సభలో ఎక్కడైతే చెప్పారో అక్కడినుంచి జేఏసీ నాయకులు సీఎం చంద్రబాబును జిల్లా కేంద్రం చేయాలని డిమాండ్ చేశారు. అంతకుముందు జేఏసీ నాయకులు భారీ ర్యాలీ నిర్వహిస్తూ నినాదాలు చేశారు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు పోతుకుంట నాగేశ్వరరావు, పోకల ప్రభాకర్, ఉద్దండపు సుబ్రహ్మణ్యం, ఆకుల సుబ్బరాయుడు,మన్నేరు సుబ్రహ్మణ్యం, షేక్ అస్లీమ్, రఘుపతి నాయుడు, మహదేవయ్య, మన్నూరు నాగభూషణ్ రెడ్డి, మల్లి కార్జున్ రెడ్డి, ప్రభాకర్ నాయుడు,విద్యార్థి సంఘం నాయకులు నాగేశ్వరరావు, నారా శివకుమార్ నాయుడు, కొండేటి విజయ్, అస్లాం షేక్, షేక్ మాజ్, షేక్ మొహమ్మద్, పి.అరీఫ్, షేక్ సుభాహాన్, కార్మికులు పాల్గొన్నారు.

కలమల్ల ఆలయ భూముల సమస్యకు పరిష్కారం : కలెక్టర్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండలంలోని కలమల్లలో శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయ భూముల సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని, మరోమారు పరిశీలన జరిపి నిర్ణయం తీసుకుంటామని జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ హామీ ఇచ్చారు. ఈ సమస్యపై సోమవారం గ్రామానికి చెందిన పలువురు చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిర్వహించిన సంగతి విధితమే. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్, ఎస్పి అశోక్కుమార్, స్థానిక ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, జమ్మలమడుగు ఆర్డీవో సాయి శ్రీ మంగళవారం గ్రామానికి చేరుకొని స్థానికులతో చర్చించారు. ప్రజల అభిప్రాయాలను స్వీకరించిన పిదప కలెక్టర్ మాట్లాడుతూ భూముల అంశంలో వాస్తవాలను అధ్యయనం చేసి సానుకూల నిర్ణయాన్ని తీసుకుంటామని స్పష్టత నిచ్చారు. ఆదినారాయణ రెడ్డి మాట్లా డుతూ గ్రామ సమస్య అయినందున ఎలాంటి ఇబ్బందులకు ఆస్కారం లేకుండా పరిష్కారం చూపాలని, పరిశీలనకు ఇతర శాఖల అధికారులను కూడా వినియోగించి నిర్ణయం తీసు కోవాలని కలెక్టర్ను కోరారు.ఒకింత వైవిధ్యాలకు ఆస్కా రం ఇచ్చింది.కలెక్టర్ చొరవతోనైనా సమస్యకు పరిష్కా రం లభిస్తుందని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

బ్రహ్మ సాగర్లో పడి మహిళ మృతి

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం : బ్రహ్మ సాగర్ రిజర్వాయర్లో స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తు నీటిలో పడి మృతి చెందిన మహిళను బ్రహ్మంగారిమఠం మండలం నరసన్న పల్లె గ్రామానికి చెందిన చేనేత కుటుంబానికి చెందిన గూడ రంగయ్య కుమార్తెగా గుర్తించారు. బ్రహ్మంగారిమఠం ఎస్సై శివప్రసాద్ సమాచారం అందుకొని వారి సిబ్బందితో హుటాహుటిన అక్కడికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. బిమఠం మండలం నరసన్నపల్లె గ్రామానికి చెందిన మండక రమణయ్య చేనేత కుటుంబానికి చెందినవాడు. అయితే చేతి వృత్తి మగ్గం వేస్తూ జీవనం సాగించేవాడని తాను ఇటీవల ఇండియన్ పెట్రోల్ బంక్ బ్రహ్మ సాగర్ రోడ్డులో ఉన్న పెట్రోల్ బంక్లో పంపు బాయ్ గా పనిచేసేవాడని అతనికి సుమారు 22 సంవత్సరాలు క్రితం అదే గ్రామానికి చెందిన గూడ రంగయ్య కుమార్తెను వివాహం చేసుకొని వారికి సంతానం వెంకట కుసుమ స్వరూప్ ఉండేవారు. అయితే లక్ష్మీదేవి మగ్గం వేస్తూ దైవభక్తి ఎక్కువ ఉండడంతో ప్రతిరోజు బ్రహ్మ సాగర్కు వెళ్లి స్నానం చేసి తిరిగి గుడికి వెళ్లి దర్శనం చేసుకొని బ్రహ్మ సాగర్కు వెళ్లి స్నానం చేస్తూ ప్రమాదవశాత్తు కాలుజారి నీటిలో పడ్డారు. 10 గంటలైనా తిరిగిరాని లక్ష్మీదేవి భర్త అక్కడికి చేరుకొని పోలీసులకు ఫిర్యాదు చేశారు.

నాగార్జున మోడల్ స్కూల్లో వినాయక చవితి వేడుకలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: నగరంలోని మారుతి నగర్లోని నాగార్జున మోడల్ స్కూల్ల వినాయక చవితి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. విద్యా సంస్థల చైర్మన్ ఎం.శివశంకర్ రెడ్డి, డైరెక్టర్ ఎం.శ్రీదేవి విద్యార్థులకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ శివ శంకర్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశం వివిధ సాంస్కృతిక, సంప్రదాయాలకు నిలయమని పేర్కొన్నారు. పిల్లలు తాము చేసే పండుగల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉంటారని తెలిపారు. వినాయకుని మట్టి విగ్రహాన్ని ఏర్పాటు చేసి విద్యార్థులు పూజించి, పాఠశాల ఆవరణంలోనే పాఠశాల ఆవరణంలోనే నిమజ్జనం చేశారు. విద్యార్థుల ఘట్టం ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంది. కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, బోధన, బోధ నేతల సిబ్బంది పాల్గొన్నారు.

వినాయక మండపాలకు అనుమతి తప్పనిసరి

విశాలాంధ్ర - సింహాద్రిపురం : వినాయక చవితి సందర్భంగా గ్రామాలలో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేయడానికి కమిటీలు తప్పనిసరిగా పోలీసులు అనుమతి పొందాలని ఎస్సై జె రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం నాడు స్థానిక పోలీస్ స్టేషన్ లో వినాయకుని ఉత్సవ కమిటీ మెంబర్లతో మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విగ్రహాలు నిలవడానికి వివాస్పద స్థలాలు కాకుండా ట్రాఫిక్ అంతరాయం లేని ప్రదేశాలను ఎంచుకోవాలన్నారు. విగ్రహాలకు నిర్వాహకుల తగిన భద్రత ఏర్పాటు చేసుకోవాలన్నారు. రాత్రి , ఉదయ సమయాలలో తప్పనిసరిగా నలుగురు తక్కువ కాకుండా విగ్రహ రక్షణ నిమిత్తం ఉండాలన్నారు. వినాయకుని మండపాల దగ్గర అశ్లీల కార్యక్రమాలు నిర్వహించకూడదన్నారు.విగ్రహాల వద్ద నిమజ్జనం రోజున ఎలాంటి ప్రమాదాలకు ,గొడవలు జరగకుండా కమిటీ మెంబర్లు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

అన్నమయ్య జిల్లా టిడిపి అధ్యక్ష రేసులో కోడూరు వాసి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజకవర్గ అసెంబ్లీ కేంద్రం కోడూరుకు చెందిన స్వర్గీయ మాజీ పార్లమెంటు సభ్యులు 1967 నుంచి అయిదు సార్లు ఎదురు లేని విజయాలు సాధించి కేంద్ర మంత్రిగా పనిచేసిన పోతురాజు పార్థసారథి మనవడు, తెలుగుదేశం పార్టీ సీనియర్ రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎమ్మెల్సీ బత్యాల చంగల్ రాయులు అల్లుడు యువ నాయకులు పోతురాజు నవీన్ కుమార్ అన్నమయ్య జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్ష పదవికి దరఖాస్తు చేసుకున్నారు.సోమవారం అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలోని సుధా ఈవెంట్స్ కళ్యాణ మండపంలో జరిగిన తెలుగుదేశంపార్టీ రాజంపేట పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశంలో త్రిసభ్య కమిటీ సభ్యులు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఆప్కాబ్ చైర్మన్ గన్నే వీరాంజనేయులు, కర్నూలు జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ (డిసిఎంఎస్) చైర్మన్ వై నాగేశ్వరయాదవ్ కు పోతురాజు నవీన్ కుమార్ దరఖాస్తు అందజేసి పరిశీలించి న్యాయం చేయాలని నవీన్ త్రిసభ్య కమిటీని కోరారు.నవీన్ ప్రతిపక్ష పార్టీల విమర్శలను ధీటుగా ఎదుర్కొనే శక్తి సామర్థ్యం కలిగిన యువ నాయకులు అని ప్రత్యేక గుర్తింపు పొందారు.

ఎమ్మెల్యే వినాయక చవితి శుభాకాంక్షలు

విశాలాంధ్ర- పీలేరు: విజ్ఞానానికి సంకేతంగా, విజయానికి మార్గదర్శిగా సర్వవిఘ్నాల అధిపతి శ్రీ వినాయకుడని పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. వినాయకుడు అంటే అంకిత భావానికి, అదృశ్య శక్తికి, అసాధ్యాన్ని సాధ్యమయ్యే బలానికి నిలువు దర్పణమన్నారు. ప్రతి కార్యం ఆయన ఆశీర్వాదంతోనే సాఫల్యాన్ని పొందుతుందన్నారు. చదువుకు, జ్ఞానానికి, విజయానికి, సామర్థ్యానికి మొదటి పీఠిక గణపతిదేనన్నారు. ఈ సందర్భంగా పీలేరు నియోజక వర్గ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

సత్యానందంను సత్కరించిన టౌన్ బ్యాంక్ చైర్మెన్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: డీఎల్‌సీఓగా బాధ్యతలు తీసుకున్న సత్యానందంను ప్రొద్దుటూరు టౌన్ బ్యాంక్ చైర్మెన్ బొగ్గుల సుబ్బారెడ్డి, టౌన్ బ్యాంక్ సీఈఓ నిరంజన్ రెడ్డి, అసిస్టెంట్ సీఈఓ మునికుమార్ రెడ్డిలు కలిసి సత్కరించారు.

పన్నుల వసూలులో ప్రత్యేక శ్రద్ధ చూపండి :కమీషనర్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మున్సిపాల్టీకి రావలసిన పన్నులు వసూలుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మున్సిపల్ కమీషనర్ రవి చంద్రారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మున్సిపల్ సమావేశ భవనంలో సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా సచివాలయాల పరిధిలో పెండింగ్‌లో ఉన్న పన్నులు వసూలుపై దృష్టి సారించాలన్నారు. అలాగే ఖాళీ స్థలాలను గుర్తించి ఆయా ఖాళీ స్థలాల యజమానులను నోటీసులు అందించి, ఆయా స్థలాలను శుభ్రంగా ఉంచుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే పందుల బెడదల లేకుండా చర్యలు తీసుకుంటున్న తరుణంలో ఎక్కడయితే ఖాళీ స్థలాలు కంపచెట్లు ఉండటంతో అక్కడ పందులు నివారం ఏర్పాటు చేసుకుంటున్నాయని గుర్తించి సమాచారం అందించాలన్నారు. అలాగే సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ నాగరాజు, టీపీఓ చంద్రమోహన్‌లతో పాటు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నియమాలు పాటించకపోతే చర్యలు :సిఐ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండల కేంద్రంతో పాటు గ్రామీణ ప్రాంతాలలో వినాయక విగ్రహాలు ప్రతిష్ఠించి ఉత్సవాలు నిర్వహించ దలచిన వినాయక కమిటీ వారు నియమ నిబంధనలు పాటించాలని అర్బన్ సిఐ కె హెమసుందర్ రావు, ఎస్ఐ లక్ష్మిప్రసాద్ రెడ్డి కోరారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో వినాయక విగ్రహాల కమిటీ వారికి ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ విగ్రహాలు ప్రతిష్ఠించి దలచిన వారు ముందస్తుగా పోలీసుల అనుమతి పొందాలన్నారు. ఏక్కడ ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో వినాయక వేడుకలు జరుపుకోవాలన్నారు. వినాయక మండపాల వద్ద మద్యం సేవించి అశ్లీల నృత్యాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డిజె అధిక సౌండ్ ను వాడరాదన్నారు. ఈ సమావేశంలో ట్రైనీ ఎస్ఐ శోభ, పోలీస్ సిబ్బంది, వినాయక విగ్రహాల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పరిహారాలు అందాలంటే ఈ పంట నమోదు తప్పనిసరి

వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణయ్య

విశాలాంధ్ర -అట్లూరు: అన్నదాతలకు ప్రకృతి వైపరీత్యాలు ఎదురైనప్పుడు ఆదుకోవాలన్న పండించిన పంటను కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలన్న మద్దతు ధర లభించాలన్న ఈ పంట సమాచారం తప్పనిసరి కాబట్టి రైతులు సాగుచేసిన పంట వివరాలను వ్యవసాయ, ఉద్యానవనాధికారుల వద్ద నమోదు చేసుకోవడంలో అప్రమత్తంగా ఉండాలని అట్లూరు మండల వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ రైతులకు తెలియజేశారు. మంగళవారం మండలంలోని తంబల గుంది గ్రామపంచాయతీలో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. అందులో మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ మరియు గ్రామ ఉద్యాన సహాయకులు శ్రీనాథ్ గ్రామ రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్దేశించి మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ పంట పెట్టిన ప్రతి రైతు పంట నమోదు చేసుకోవాలి ఎవరైతే పంట నమోదు చేసుకున్న వారికి ఇతర ప్రభుత్వ సదుపాయాలతో పాటు యూరియా అందజేయబడుతుంది. ఎన్ ఎఫ్ ఎస్ ఎం పథకం కింద 50% సబ్సిడీతో పురుగుమందులు ,జిప్సం త్వరలో రైతులకు అందజేస్తామన్నారు.

మట్టి విగ్రహాలను పూజించాలి

మేయర్, మాజీ డిప్యూటీ సీఎం పిలుపు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలనే పూజించాలని మాజీ డిప్యూటీ సీఎం అంజద్‌బాష, నగర మేయర్ సురేష్‌బాబు పిలుపునిచ్చారు. మంగళవారం మురళి థియేటర్ సమీపంలోని ఆహార్ భవన్, ఎంజాయ్ క్రీస్ పాయింట్ ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో చేసిన విగ్రహాలను వాడటం వల్ల నీరు, భూమి కాలుష్యం అవుతాయన్నారు. మట్టి విగ్రహాల వల్ల పర్యావరణానికి మేలు జరుగుతుందని, వాటినే ప్రోత్సహించాల్సిన అవసరముందన్నారు. ప్రతి ఒక్కరూ పండుగను శాంతియుతంగా, ఆనందకరంగా నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. ప్రజలపై వినాయకుడి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో 23వ డివిజన్ కార్పొరేటర్ తుంగా విజయలక్ష్మి, డివిజన్ ఇన్‌చార్జి ఐస్‌క్రీం రవి, పలువురు వైసిపి నేతలు, కార్పొరేటర్లు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

లింగాల మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

77 లక్షల రూపాయలు స్వాహా చేసిన అధికారులు

విశాలాంధ్ర - లింగాల : మంగళవారం లింగాల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సభాభవనంలో మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ అలవలపాటి రమాదేవి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సచివాలయ సిబ్బంది, 16 శాఖల అధికారులు హాజరు కావాల్సి ఉండగా చాలా శాఖల అధికారులు సమావేశానికి హాజరు కాలేదు. సమావేశంలో ప్రధానంగా 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.77 లక్షలు దుర్వినియోగం అయిన విషయం పై చర్చ నడిచింది. పాత్రికేయులు ప్రశ్నించగా ఎంపీడీవో ఆదినారాయణ రెడ్డి స్పందిస్తూ "జూన్‌లోనే ఈ దుర్వినియోగం బయటపడింది. అప్పటి అధికారులు, ఉద్యోగులు కుమ్మక్కై చెక్కులు మార్చే రూపంలో మూడు సంవత్సరాల కాలంలో నిధులను మింగేశారు. ఈ విషయం పై జిల్లా పరిషత్ సీఈఓ ఫిర్యాదు చేయగా ఆమె విచారణ కూడా చేశారు. త్వరలోనే సంబంధిత వారిపై చర్యలు తీసుకొని ఉన్నతాధికారులు రికవరీ చేస్తారు అని తెలిపారు. ఎంపీపీ రమాదేవి మాట్లాడుతూ ప్రజల సొమ్మును కాపాడాల్సిన అధికారులు నిధులను దుర్వినియోగం చేయడం దురదృష్టకరం. మేము ఇప్పటికే జడ్పీ సీఈఓకు, ఇటీవల కలెక్టర్‌కి కూడా ఫిర్యాదు చేశాం. అప్పటి పరిపాలన అధికారి కె. సురేంద్రనాథ్, ప్రస్తుత యేవో, జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్‌లతో కలిసి రూ.77 లక్షలు మింగేశారు. వీరిపై కఠిన చర్యలు తీసుకోవాలి అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మా సర్పంచ్‌లు, ఎంపీటీసీలు గ్రామాభివృద్ధి పనులు చేయడానికి నిధులు అందకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం వున్న నిధులన్నీ స్వాహా చేసేసారు అని వేదన వ్యక్తం చేశారు.

పాఠశాలకు ఆట వస్తువుల వితరణ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రాజుపాళెం మండలంలోని వెలవలి గ్రామం జిల్లా పరిషత్ హైస్కూల్‌కు మన ప్రజా సేవాసమితి ఆధ్వర్యంలో ముఖ్య అతిధిగా టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వీఎస్ ముక్తియార్, మన ప్రజాసేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎండి అయూబ్ ఖాన్ చేతుల మీదుగా ప్రధానోపాధ్యాయురాలు ఉమా మహేశ్వరికి అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా పాల్గొన్న వీఎస్ ముక్తియార్ మాట్లాడుతూ హైస్కూల్‌కు అవసరమైన ఫుట్ బాల్, వాలీబాల్, త్రో బాల్, క్యారం బోర్డ్, చెస్ బాక్సులు, రింగ్ బాల్ ఇంకా ఆటలకు అవసరమైన వస్తువులు అందించడం సంతోషం అన్నారు. వెలవలి హైస్కూల్‌కు గ్రౌండ్ సౌకర్యం ఉన్నందువలన ఆట వస్తువులు జాగ్రత్తగా వాడుకొని మంచి జ్ఞానం మరియు స్పోర్ట్స్‌లో మంచి నైపుణ్యం స్కూల్‌కు పేరు తేవాలని కోరారు. స్టేజీ కోసం అభివృద్ధికి ఎల్లప్పుడు నా సహకారంగా రూ.10వేలు రూపాయలు అందించారు. విద్యా కమిటీ చైర్మెన్ జాకీర్ హుస్సేన్ దాతల సహకారంతో స్కూల్ అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ బ్యాంక్ డైరెక్టర్ ఖలీల్, సాంబశివారెడ్డి, గౌస్ లాజం, ఉపాధ్యాయులు చక్రపాణి రెడ్డి, రామసుబ్బారెడ్డి, డ్రిల్ మాష్టర్ చంద్ర ఓబుళరెడ్డి, యూసుఫ్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేద్దాం

రాష్ట్ర అధికార ప్రతినిధి చప్పిడి మహేష్ నాయుడు

విశాలాంధ్ర - సుండుపల్లె : మండల కేంద్రంలోని రాష్ట్ర అధికార ప్రతినిధి చప్పిడి మహేష్ నాయుడు స్వగృహంలో మంగళవారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని పలు సమస్యలపై చర్చించారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు అధైర్య పడవద్దని భరోసానిచ్చారు. మనందరం కలిసికట్టుగా పార్టీ కోసం పని చేద్దాం పార్టీ బలోపేసాను కృషి చేద్దాం అన్నారు. మనందరి సమస్యలు అధినాయకత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించుకుందాం అన్నారు.

మనోహర్ సేవలు మరువలేనివి

విశాలాంధ్ర వీరబల్లి : వీరబల్లి మండల ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ మనోహర్ సేవలు మరువలేవని విఆర్డిఎస్ సురేంద్రారెడ్డి తెలిపారు. మంగళవారం బదిలీపై వెళ్తున్న మేనేజర్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సురేంద్రారెడ్డి మాట్లాడుతు మనోహర్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడంతో ఖాతాదారుల మన్ననలు పొందారాని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాబు రెడ్డి, ధర్మారెడ్డి, విశ్వనాథ రెడ్డి, శ్రీనివాసులు, వెలుగు ఎపిఎమ్ ఖాదర్ వలి, ఆనిమేటర్లు బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్,,సిఐలను కలిసిన ఎంఆర్పిఎస్ నాయకులు

విశాలాంధ్ర- పీలేరు: పీలేరు తహసీల్దార్ శివ కుమార్,పీలేరు అర్బన్ సిఐ. యుగేందర్ లను ఏపీ.ఎంఆర్పిఎస్ జిల్లా నాయకులు మంగళవారం కలిశారు. మాదిగ దళిత సమస్యలపై దళితులయొక్క భూ సమస్యలు మరియు అంబేద్కర్ భవన్ కు భూమి కేటాయించాలని తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. తహసీల్దార్ సానుకూలంగా స్పందించి దళితులు సమస్యల పైన వస్తే న్యాయం చేస్తామని అంబేద్కర్ భవన్కు భూమి పరిశీలించి ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగిందన్నారు. మాదిగ దళితుల సమస్యలపై లా అండ్ ఆర్డర్ విషయంలో పీలేరు మండలం సిఐ. యుగేందర్ ని ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మరియు నియోజకవర్గ పీలేరు మండలం నాయకులు కలిసి కొన్ని సమస్యల పైన మాట్లాడడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా అధ్యక్షులు ఎద్దుల చెన్నకేశవులు, అన్నమయ్య జిల్లా గౌరవ అధ్యక్షులు నాగయ్య, ఎరుకుల యానాది సేవా సంఘం జిల్లా అధ్యక్షులు కిల్లా విజయ్ కుమార్, ఉమ్మడి చిత్తూరు జిల్లా కన్వీనర్ చంద్రయ్య, పీలేరు నియోజకవర్గ అధ్యక్షులు గురునాథం,పీలేరు మండల అధ్యక్షులు పురుషోత్తం, ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు, కృష్ణయ్య, గుర్రప్ప,హరినాథ్, భాను, మల్లికార్జున, ఆంజనేయులు, రమణయ్య, బాబు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి చొరవతో గోపగుడిపల్లికు జలకళ

విశాలాంధ్ర - రామాపురం :బి మండలం లోని గోపగుడిపల్లి గ్రామపంచాయితీ లోని గత కొన్ని రోజులుగా నీటి సమస్యతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతూ ఉండడంతో వెంటనే ఈ విషయాన్ని రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లడంతో వెంటనే స్పందించిన మంత్రి మంగళవారం బోర్ వేపించడం నీరు సమృద్ధిగా పడడంతో తెలుగుదేశం పార్టీ నాయకులు వెంకటరామరాజు, సుబ్బారెడ్డి, నాగేంద్ర, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మంత్రి రాంప్రసాద్ రెడ్డి గారికి ఆయన సోదరుడు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గారికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

వైవీయూలో మొక్కలు నాటిన వీసీ

విశాలాంధ్ర- కడప వైవీయూ : యోగి వేమన విశ్వవిద్యాలయం వైస్ చాన్సిలర్ ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు బొటానికల్ గార్డెన్ లో మొక్కలు నాటారు. విశ్వవి ద్యాలయ ప్రాంగణంలోని బొటానికల్ గార్డెన్‌కు తొలిసారిగా వచ్చిన విసికి గార్డెన్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎ.మధుసూదన్ రెడ్డి అక్కడ పెరుగుతున్న మొక్కలను, వాటి జాతులు, మందు మొక్కలు అంతరించిపోతున్న జాతుల మొక్కల సంరక్షణ గురించి విసిగి వివరించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ మధుసూదన్ రెడ్డి కృషిని వీసీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో బొటానికల్ గార్డెన్ సిబ్బంది స్కాలర్లు పాల్గొన్నారు.

మూడు పార్టీలు రద్దు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరుకు చెందిన మూడు రాజకీయ పార్టీలను ఎన్నికల జాబితా నుండి తొలగించినట్లు సహాయ ఎన్నికల నమోదు అధికారి గంగయ్య వెల్లడించారు. ఈ సంధర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాయలసీమ రాష్ట్ర సమితి, వైఎస్సార్ బహుజన, సధర్మ సంస్థాపన పార్టీలు 2019 నుండి 6సంవత్సరాలుగా ఏ ఎన్నికలలోనూ, ప్రజాసభకు లేదా ఏ రాష్ట్ర శాసనసభకు లేదా ఉప ఎన్నికలలోనైనా ఏ అభ్యర్థిని నిలబెట్టలేదని అన్నారు. ఈ పార్టీలకు ఎటువంటి సమాధానం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించడమైనదని ఆయన తెలిపారు.

పట్టణ పర్యటనలో మున్సిపల్ కమీషనర్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మున్సిపల్ కమీషనర్ సి.రవిచంద్రా రెడ్డి పట్టణ పర్యటనలో భాగంగా మంగళవారం మోడంపల్లి ఎల్లమ్మ టెంపుల్ వద్ద రోడ్లు స్వీపింగ్ మరియు డిబిసిఎస్ స్కూల్ నందు కాలువలో పేరుకుపోయిన చెత్తను పారిశుద్ధ్య కార్మికులచే తొలగించారు. ఆ వార్డులో ఇంటి ఇంటి చెత్త సేకరణ ప్రతి రోజు జరిగేలా చూడాలని సంబంధించిన శానిటేషన్ సిబ్బంది వారికి ఆదేశించారు. అలాగే రోడ్ ప్యాచింగ్ మరియు నాగమ్మ పాయింట్ వద్ద ఉన్న కాలువను మరమ్మతులు చేయవలసిందిగా సంబంధించిన ఇంజనీరింగ్ విభాగం వారికి ఆదేశించారు. అనంతరం స్థానిక టీబీ రోడ్డులోని అన్నా క్యాంటీన్‌ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.రాజేష్, మరియు అసిస్టెంట్ ఇంజనీర్ జి.వినోద్‌కుమార్ రెడ్డి మరియు సునీతలు పాల్గొన్నారు.

జేసీబీ తో పారిశుద్ధ్య పనులు

విశాలాంధ్ర - పీలేరు: పీలేరులో వినాయక చవితి సందర్భంగా విగ్రహాలను నిమజ్జనం చేసే అయ్యప్పనాయునిచెరువు వద్ద పీలేరు సర్పంచ్ హబీబ్ భాషా సొంత నిధులతో పారిశుధ్య చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని కమిటీ సభ్యులు జ్ఞానంగారి శ్రీధర్, బిజెపి రమణ, దినకర్, భాస్కర్ రెడ్డి, మోహన్ రెడ్డి, పారిశుధ్య అధికారి నౌషాద్ తదితరులు పర్యవేక్షించారు.

ప్రొద్దుటూరు డీఎల్‌సీఓగా సత్యానందం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: జిల్లాలో ముగ్గురు ఎస్‌డీఎల్‌సీఓలకు డీఎల్‌సీఓలుగా ప్రభుత్వం పదోన్నతి కల్పించి బదిలీ చేసింది. ప్రొద్దుటూరు డీఎసఎల్‌సీఓ సత్యానందం, కడప డీఎల్‌సీఓగా గోపికృష్ణ, కడప డీసీఓగా బ్రహ్మానంద రెడ్డిలను ప్రభుత్వం నియమించింది. ప్రొద్దుటూరు పట్టణంలోని డీఎల్‌సీఓ కార్యాలయంలో సత్యానందం మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఎస్‌డీఎల్‌సీఓలతో, కార్యాలయ ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే వరదను కలిసిన డీఎల్‌సీఓ సత్యానందం: ప్రొద్దుటూరు డీఎల్‌సీఓగా బాధ్యతలు చేపట్టిన సత్యానందం మంగళవారం కామనూరులోని ఆయన స్వగృహంలో ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డిని కలిశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యేకు బొకే అందజేసి సన్మానించారు. సహకార సంఘాలను అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఎమ్మెల్యే వరద కోరారు. సహకార సంఘాలు ఆర్థికంగా బలోపేతం కావడానికి ఆడిట్ పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు.

ప్రతి పాఠశాలలో స్కౌట్ యూనిట్ తప్పనిసరి: డీఈవో

విశాలాంధ్ర- రాయచోటి : పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు అన్ని రకాల ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో స్కౌట్ యూనిట్ ను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి సుబ్రహ్మణ్యం సూచించారు. రాయచోటిలోని డైట్ నందు మంగళవారం ఉదయం పిఎం (ప్రైమ్ మినిస్టర్ స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా) పాఠశాలల ప్రిన్సిపాల్స్ కు, ప్రధానోపాధ్యాయులకు, యూనిట్ లీడర్లకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనిట్ లీడర్లను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 39 పీఎం పాఠశాలల్లో స్కౌట్ కార్యకలాపాల కోసం సమగ్ర శిక్ష ద్వారా కేటాయించబడిన 50 వేల రూపాయలను నిబంధనల ప్రకారం ఖర్చు చేయాలన్నారు. విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావం, నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి స్కౌట్ శిక్షణ దోహదపడుతుందన్నారు. స్కౌట్ లో ప్రవేశం పొందడం వల్ల విద్యార్థులకు దేహదారుఢ్యం, నిజాయితీ, ధైర్య సాహసాలు, సేవాగుణం లాంటి ఉత్తమ పౌరసత్వ లక్షణాలతో పాటు విద్య, ఉద్యోగ అవకాశాలలో రిజర్వేషన్ సౌకర్యం లభిస్తుందన్నారు. స్కౌటిజం ద్వారా మెరుగైన సమాజం ఏర్పడుతుందన్నారు. అనంతరం స్కౌట్ జిల్లా కార్యదర్శి మడితాటి నరసింహారెడ్డి అకాడమిక్ క్యాలెండర్ ప్రకారం పాఠశాలల్లో నిర్వహించవలసిన స్కౌట్ కార్యకలాపాల గురించి వారికి అవగాహన కలిగించారు. స్కౌట్ నందు ప్రవేశం పొందిన విద్యార్థుల వివరాలను ఆన్లైన్లో ఏ విధంగా నమోదు చేయాలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం స్కౌట్ నందు శిక్షణ పూర్తి చేసిన యూనిట్ లీడర్లకు డీఈవో ధ్రువపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మడితాటి నరసింహారెడ్డి, అసిస్టెంట్ స్టేట్ ఆర్గనైజింగ్ కమిషనర్ లక్ష్మీకర్, సమగ్ర శిక్ష అసిస్టెంట్ ఏఎంఓ షమీవుల్లా ,స్కౌట్ మాస్టర్స్, గైడ్ కెప్టెన్స్ తదితరులు పాల్గొన్నారు.

చవితి పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి :సిఐ

విశాలాంధ్ర - లింగాల : మండల వ్యాప్తంగా వినాయక చవితి పండుగను శాంతియుత వాతావరణంలో జరిపేందుకు పోలీస్ శాఖ విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. ఈ క్రమంలో లింగాల పోలీస్ స్టేషన్ పరిధిలో కూడా పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. మంగళవారం జరిగిన ఈ సమావేశంలో పులివెందుల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్.వి. రమణ మాట్లాడుతూ లింగాల స్టేషన్ పరిధిలో మొత్తం 63 వినాయక మండపాలకు అనుమతులు మంజూరు చేశాం. కమిటీలు పండుగను ప్రశాంతంగా, ఎటువంటి వివాదాలు లేకుండా నిర్వహించాలన్నారు.. ఈ సమావేశంలో లింగాల ఏ.ఎస్.ఐ. శేషయ్య హెడ్ కానిస్టేబుల్ రాజు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మట్టి గణపతే మహా గణపతి

విశాలాంధ్ర-రామాపురం: మట్టి గణపతి మహా గణపతిని జీవ వైవిధ్య అవార్డు గ్రహీత మోపురి శ్రీనాథ రెడ్డి అన్నారు. వినాయక చవితి పండుగ సందర్భంగా భక్తులకు పర్యావరణ పరిరక్షణకు లో భాగంగా జీవ వైవిధ్య అవార్డు గ్రహీత మోపురి శ్రీనాథ రెడ్డి ప్రతి సంవత్సరం మండలములో మట్టి గణపతిని వితరణ చేస్తారు. ఈ కార్యక్రమంలో రామాపురం మండలం తెలుగుదేశం నాయకుడు అంజనారెడ్డి, మాధవి, సూరం శివారెడ్డి, అయోధ్య పురం పట్టాభి రెడ్డి, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

యూరియాను కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

విజిలెన్స్ అధికారులు

విశాలాంధ్ర - రైల్వే కోడూరు : వ్యవసాయ రైతులు ఉపయోగించే యూరియాను బ్లాక్ మార్కెట్ తరలించి కొరత సృష్టిస్తే సంబంధిత ఎరువుల దుకాణాల లైసెన్స్ రద్దు చేసి షాపులను సీజ్ చేసి కఠిన చర్యలు తీసుకుంటామని విజిలెన్స్ అధికారుల బృందం జె మురళీకృష్ణ హెచ్చరించారు.ఆంధ్రప్రదేశ్ స్టేట్ చీఫ్ సెక్రటరీ విజయానంద్ ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ అధ్వర్యంలో మంగళవారం చిట్వేల్ మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను, గోదాములను, హోల్ సేల్ డీలర్ల షాపుల్లో, రిటైల్ షాపుల్లో విజిలెన్స్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూరియా,డిఎపి, కాంప్లెక్స్ పొటాష్ ఎస్ ఎస్ పి తదితర ఎరువులను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విక్రయించాలన్నారు.అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. యూరియాను కేవలం వ్యవసాయ అవసరాలకు మాత్రమే వినియోగిం చాలన్నారు.యూరియా కోసం రైతులు ఆందోళన చెందవద్దు రబీ సీజన్ లో వ్యవసాయానికి అవసరమైనంత యూరియా ఉందన్నారు.ఎరువుల సరఫరా విషయంలో నిత్యం ప్రత్యేక నిఘా ఉంచామన్నారు.ఆకస్మిక తనిఖీ కార్యక్రమంలో చిట్వేల్ మండల వ్యవసాయ శాఖ అధికారి జి సుధాకర్, విజిలెన్స్ కానిస్టేబుల్ టిప్పు సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

పండుగను ఆనందంగా జరుపుకోవాలి

విశాలాంధ్ర- రాయచోటి రూరల్ : పర్యావరణ పరిరక్షణకు ప్రజలందరూ మట్టి వినాయక విగ్రహాలు,ప్రతిమలతో వినాయక చవితి పండుగను నిర్వహించుకోవాలని తహసిల్దార్ నరసింహ కుమార్,అర్బన్ సీఐ వెంకటా చలపతి, మున్సిపల్ కమిషనర్ జి రవి,మానవత సంస్థ చైర్మన్ అరామటి శివగంగి రెడ్డి కోరారు. రాయచోటి పట్టణంలో ప్రతిభా జూనియర్ కళాశాల కరస్పాండెంట్, మానవత సంస్థ చైర్మన్.అరమాటి శివగంగి రెడ్డి సౌజన్యంతో మానవత సంస్థ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి తహసిల్దార్ నరసింహ కుమార్,అర్బన్ సీఐ వెంకటా చలపతి, మున్సిపల్ కమిషనర్ జి రవి లు ముఖ్య అతిథులుగా హాజరై మానవత సంస్థ ప్రతినిధులు తో కలిసి మహిళా భక్తులకు సుమారు మూడువేలు మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు బ్రహ్మానంద రెడ్డి,అధ్యక్షులు అంకం జయచంద్ర రెడ్డి,ఆత్మీయ సహకార కమిటీ అధ్యక్షులు చింత రెడ్డి వెంకట్రామి రెడ్డి,కో చైర్మన్ షకీల్,ఉపాధ్యక్షులు మురళి మోహన్, బోజనపు శివరామకృష్ణ,ట్రెజరర్ టేకూరి నాగార్జున,మాజీ అధ్యక్షులు గండ్లపెంట ఖాదర్ బాషా,సుదర్శన్ రెడ్డి,బి ఏ నాగయ్య, జయచంద్ర, అష్రఫ్ అలీ తదితర మానవత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మండల ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

విశాలాంధ్ర- అట్లూరు: అట్లూరు మండల ప్రజలకు తెలుగుదేశం పార్టీ మండల సీనియర్ నాయకులు బోవిల్ల నందగోపాల్ రెడ్డి బ్రదర్ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బోవిల్ల అమర్నాథ్ రెడ్డి లు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను మండల ప్రజలు భక్తి శ్రద్ధలతో ఆనందోత్సాహాలతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని తెలిపారు. ప్రజలకు ఎలాంటి విఘ్నాలు కలగకుండా సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో కలకాలం వర్ధిల్లాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.వాతావరణ కాలుష్యాన్ని నివారించేందుకు అందరూ మట్టితో తయారుచేసిన ప్రతిమలను వినియోగించాలని నందగోపాల్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డిలు మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

కౌన్సిలర్ మిత్తికాయల సునీత యాదవ్

విశాలాంధ్ర- అట్లూరు: బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని బంకపాలెంలో అనారోగ్యంతో మృతి చెందిన బాల వెంకటయ్య కుటుంబానికి అండగా ఉంటానంటూ ఆ కుటుంబానికి బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రితీష్ కుమార్ రెడ్డి, సహకారంతో ఆ కుటుంబానికి దహన సంస్కారాల కోసం రూ 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన బద్వేల్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మిత్తి కాయల రమణ యాదవ్, బద్వేల్ మున్సిపాలిటీ 33 వ వార్డు కౌన్సిలర్, తెలుగుదేశం పార్టీ ఫ్లోర్ లీడర్ మిత్తికాయల సునీత యాదవ్ అందజేశారు.

మట్టి గణపతులను పూజించి పర్యావరణాన్ని రక్షిద్దాం

మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేసిన కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

జిల్లా ప్రజలకు "వినాయక చవితి" శుభాకాంక్షలు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ఈనెల 27న వినాయక చవితి పండుగను పురస్కరించుకొని పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులను పూజించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ప్రజలను కోరారు. మంగళవారం స్థానిక స్టేట్ గెస్ట్ హౌస్ కోటిరెడ్డి సర్కిల్ వద్ద పర్యావరణ కాలుష్య నియంత్రమండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించి ఆయన చేతుల మీదుగా నగర ప్రజలకు మట్టి వినాయక విగ్రహాలు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ మట్టి విగ్రహాలతో వాయు, నీటి కాలుష్యాన్ని పూర్తిగా నివారించవచ్చన్నారు.కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో మట్టి గణపతులను పంపిణీ చేస్తూ పర్యావరణంపై అవగాహన కార్యక్రమాలు

నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మట్టి వినాయకులను పూజించడం వల్ల పర్యావరణ పరిరక్షణతోపాటు సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ కాలుష్య నియంత్ర మండలి అధికారులు, నగర ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ప్రజలకు "వినాయక చవితి" శుభాకాంక్షలు : కలెక్టర్

రాష్ట్ర ప్రభుత్వ సుపరిపాలనలో ప్రజలకు సంక్షేమ ఫలాలు సంతృప్తస్థాయిలో అందాలని, జిల్లా ప్రజలకు పరిపూర్ణమైన ఆయురారోగ్యాలు సిద్ధించాలని కోరుకుంటూ.. ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని.. జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, ప్రజాప్రతినిధులు ఆకాంక్షించారు. ఈ నెల "27న "వినాయక చవితి" పర్వదినాన్ని పురస్కరించుకుని... వారు మంగళవారం ఒక ప్రకటనలో.. జిల్లా ప్రజలకు తమ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. పండుగలు, వేడుకలు.. మన సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతిబింబాలు అని.. ఈ వినాయక చవితి పర్వదినం.. ప్రతి ఒక్కరికీ విఘ్నాలను తొలగించి సంతోషాన్ని, ఆనందాన్ని అందించాలని ఆయన ఆకాంక్షించారు. వినాయక చవితి సంధర్భంగా.. ఆ మహాగణపతి ఆశీస్సులతో.. ప్రతీ ఇల్లు సంక్షేమ, సౌభాగ్యాలతో శోభాయమానంగా వెలుగొందాలన్నారు. పల్లెసీమలు.. పశుసంపద, వ్యవసాయ, ఉద్యాన పంటలతో సుభిక్షంగా కలకళలాడాలని ఆకాంక్షిస్తూ..కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి తో పాటు ఎస్.పి. అశోక్ కుమార్, జేసి అదితి సింగ్, డి ఆర్ వో విశ్వేశ్వర నాయుడు,ఎంపీలు, జిల్లాలోని ఎం.ఎల్.సీలు, ఎమ్మెల్యేలు ఆ ప్రకటనలో జిల్లా ప్రజలందరికీ "వినాయక చవితి" శుభాకాంక్షలు తెలియజేశారు.

సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులుగా వెంకట శివ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : సిపిఐరాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా కడప నగర కార్యదర్శి యన్. వెంకట శివ వరుసగా మూడవ సారి ఎన్నికయ్యారు.గతంలో 2019లో కడపలో జరిగిన సిపిఐ రాష్ట్ర మహాసభలో మొదటి సారిగా, 2022 లో వైజాగ్‌లో జరిగిన రాష్ట్ర మహసభలో రెండవ సారి రాష్ట్ర సమితి సభ్యులుగా వెంకట శివ ఎన్నికయ్యారు.ఈ నెల 20 నుండి 25 వ తేదీ వరకు ఒంగోలు లో జరిగిన సిపిఐ రాష్ట్ర 28 వ మహాసభల చివరి రోజు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులుగా 81 మందిని, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా 33 మందితో నూతన రాష్ట్ర కౌన్సిల్, కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఈ మహాసభ గత మూడు సంవత్సరాల కార్యకలాపాలను సమీక్ష చేసుకొని ప్రస్తుతం దేశంలో రాష్ట్రంలో ఎన్డీఏ పాలకులు అనుసరిస్తున్న విధానాలపై చర్చించారు. పలు ప్రజా సమస్యలపై తీర్మానాలు ప్రవేశపెట్టి ఆమోదించారు. సెప్టెంబర్‌లో పంజాబ్ చండీగర్ లో జరిగే సిపిఐ జాతీయ మహాసభలను, డిసెంబర్‌లో ఖమ్మంలో జరిగే సిపిఐ వందేళ్ల ముగింపు కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులుగా మరో మారు ఎన్నిక చేసిన రాష్ట్ర నాయకత్వంకు ధన్యవాదాలు తెలిపారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులుగా వెంకట శివ ఎన్నిక పట్ల సిపిఐ కడప నగర సమితి నేతలు, పలువురు హర్షం వ్యక్తం చేశారు.

'ఇంటింటికి కాంగ్రెస్‌లో సయ్యద్ గౌస్‌పీర్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : "ఇంటింటికి కాంగ్రెస్" అనే నినాదంలో భాగంగా పీసీసీ అధ్యక్షులు వై. ఎస్ షర్మిల రెడ్డి నాయకత్వంలో, కడప డీసీసీ ప్రెసిడెంట్ విజయ జ్యోతి ఆదేశాల మేరకు కడప జిల్లా జనరల్ సెక్రటరీ సయ్యద్ గౌస్ పీర్ ఆధ్వర్యంలో గౌస్ నగర్ 27వ డివిజన్‌లో ఇంటింటి కాంగ్రెస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో డివిజన్ ఇన్చార్జిలు షామీర్ హుస్సేన్ హుస్సేన్, సిద్ధిక్, కరీముల్లాహ్, అంజన్ కుమార్ ఫాజులుల్లాహ్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతు సేవలో నిమగ్నం..ప్రభుత్వానికి మంచి పేరు తెండి..

చైర్మన్‌ల ప్రమాణంలో ఎమ్మెల్యే, ఆది, టిడిపి ఇన్చార్జి భూపేష్ పిలుపు

విశాలాంధ్ర- యర్రగుంట్ల : సహకార పరపతి సంఘాల చైర్మన్లు రైతు సేవలో నిమగ్నం కావడం, వారికి అన్ని విధాలుగా చేయూతనివ్వాలని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆదినారాయణ రెడ్డి సూచించారు. సున్నపు రాళ్లపల్లె, తిప్పలూరు సహకార పరపతి సంఘాల చైర్మన్లుగా మల్లు గోపాల్ రెడ్డి, బంగారు ముని రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. స్థానిక మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో మంగళవారం అట్టహాసంగా జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే తో పాటు టిడిపి నియోజకవర్గ బాధ్యులు భూపేష్ రెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సొసైటీల చైర్మన్లు రైతులకు అండగా నిలవడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు కర్షకులకు అందేలా చూడాలని సూచించారు. రైతులకు రుణ సదుపాయం కల్పించడంతోపాటు బ్యాంకుల ద్వారా చేకూరు ప్రయోజనాల పై అవగాహన కల్పించాలని ఆది సూచించారు. గత వైకాపాకు ప్రస్తుత కూటమి ప్రభుత్వానికి వ్యత్యాసం ఉందా లేదా అంటూ ఎమ్మెల్యే ప్రశ్నించారు. ఆది ప్రసంగం సామెతలను గుర్తు చేస్తూ సాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పదేపదే పి ఫోర్ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ తమ వంతు తోడ్పాటు అందించాలని కోరడం కనిపించింది. భూపేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తున్న నేపథ్యంలో వైకాపా నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని ఎద్దేవా చేశారు. మంచి చేస్తున్న ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని భూపేష్ కోరారు. ఈ సందర్భంగా నేతలకు పూలమాలలు వేసేందుకు శ్రేణులు పోటీపడ్డారు. ఎమ్మెల్యే సున్నితంగా తిరస్కరిస్తూ వాటిని తిరిగి వారికే వేయడం కనిపించింది. చైర్మన్ లను నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, బంధువులు పూలమాలలు, దుశ్శాలువులతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. గోపాల్ రెడ్డి, బంగారు రెడ్డి పదవులు దక్కేందుకు సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి మండల పర్యవేక్షకులు తప్పెట్ల మధుసూదన్ రెడ్డి, మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ నాగరాజు, వైస్ చైర్మన్ ఎస్.జగదీశ్వర్ రెడ్డి, డిసిసి బ్యాంకు మేనేజర్ షకీలా భాను, సూపర్వైజర్ మధుసూదన్ రెడ్డితో పాటు ఫియాజ్ హుస్సేన్, స్వామి, శ్రీకాంత్ రెడ్డి కూటమి శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో పండగను జరుపుకోండి

విశాలాంధ్ర - సుండుపల్లి : స్థానిక పోలీస్ స్టేషన్‌లో వినాయక చవితి సందర్భంగా విగ్రహాలు ఏర్పాటు చేసుకుంటున్న నిర్వాహకులు నిబంధనలు సిఐ వరప్రసాద్ ఎస్ఐ ముత్యాల శ్రీనివాసులు తెలిపారు. మండలంలో వినాయక చవితి సందర్భంగా ప్రజలందరికీ ముందుగా వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేసి విగ్రహాలు ఏర్పాటు చేసుకుంటున్న వారికి పలు సూచనలు నిబంధనలు వివరించారు ఈ సందర్భంగా సిఐ వరప్రసాద్ మాట్లాడుతూ ఎవరైతే విగ్రహాలు ఏర్పాటు చేసుకుంటున్నారు వారు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలి. వినాయకుడి నిమజ్జనం రోజున డీజేలు,రికార్డింగ్ డాన్స్‌లు అనుమతి లేదు.అలా కాకుండా చట్టానికి వ్యతిరేకంగా కార్యక్రమాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తీసుకోబడతాయని ఆయన తెలియజేశారు.

ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

రాష్ట్ర అధ్యక్షురాలు పి. సుభాషిణి ఆశాలకు పిలుపు

విశాలాంధ్ర-కడప రూరల్ : కడప జిల్లాలో జరిగే ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ 3వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పి.సుభాషిణి పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక కడప జిల్లా ఏఐటియుసి కార్యాలయంలో జిల్లా ఆశా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి మాట్లాడారు. కడపలో ఈనెల 30, 31,శనివారం, ఆదివారం రెండు రోజులపాటు మహాసభలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కడప స్టేట్ గెస్ట్ హౌస్ కోటిరెడ్డి సర్కిల్ నుండి సాయిబాబా థియేటర్, ఎన్టీఆర్ సర్కిల్, సెవెన్ రోడ్స్, ఒకటవ గాంధీ బొమ్మ, గోకులాడ్జి, కృష్ణ థియేటర్, మున్సిపల్ హైస్కూల్ మీదుగా వైయస్సార్ ఆడిటోరియం వరకు భారీ ప్రదర్శన వైఎస్ఆర్ ఆడిటోరియం నందు సభ నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ మహాసభలకు ఆశా వర్కర్స్ యూనియన్ ఆల్ ఇండియా జనరల్ సెక్రెటరీ మల్లికా, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. ఓబులేసు, రాష్ట్ర అధ్యక్షులు ఆర్.రవీంద్రనాథ్, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ, ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎస్. వెంకటసుబ్బయ్య హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ మహాసభలలో ఆశా వర్కర్స్ ను మెడికల్ ఉద్యోగులుగా గుర్తించి పర్మినెంట్ చేయాలని, అంతవరకు ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, ఈఎస్ఐ,పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వల సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని తీర్మానాలు చేసి భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ రూపొందించుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాలలోని ఆశా వర్కర్లు పెద్ద ఎత్తున హాజరై మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గుంటి వేణుగోపాల్, ఏఐటియుసి జిల్లా నాయకులు పి.చంద్రశేఖర్,ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు యు. మరియమ్మ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పివి రమణమ్మ, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ బి.శాంతమ్మ, జిల్లా కోశాధికారి సి.అమ్ములు, జిల్లా ఉపాధ్యక్షులు వరలక్ష్మి, శోభారాణి, అనసూయ, డోరతి, ఉమామహేశ్వరి, నగర అధ్యక్షులు లక్ష్మీ నరసమ్మ, అనిత, పార్వతి, రేణుక పాల్గొన్నారు.

ఎలక్ట్రానిక్ వ్యర్థాలతో జాగ్రత్తగా ఉండాలి

వ్యర్థాల నిర్వహణతో పర్యావరణ పరిరక్షణ

ఏపీ కాలుష్య నియంత్రణ మండలి

కడప ప్రాంతీయ కార్యాలయం పర్యావరణ ఇంజినీర్ సుధ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఎలక్ట్రానిక్ వ్యర్థాలతో జాగ్రత్తగా ఉండాలని ఏపీ కాలుష్య నియంత్రణ మండలి, కడప ప్రాంతీయ కార్యాలయం పర్యావరణ ఇంజినీర్ సుధ తెలిపారు. హుల్లాడెక్ రీసైక్లింగ్, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలితో కలిసి హోటల్ మానస ఇన్ లో ఎలక్ట్రానిక్ వ్యర్థాల (ఈ-వేస్ట్) నిర్వహణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యర్థాల నిర్వహణతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమన్నారు. ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సరిగ్గా పారవేసే బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలని కోరారు. ముందుగా ధృవీకరించిన రీసైక్లర్లను గుర్తించాలన్నారు. వారి ద్వారా వ్యర్థాలను సక్రమంగా చానలైజ్ చేయాలన్నారు. రీసైక్లర్లు, పరిశ్రమలు, గృహాలు కలిసి పని చేసినప్పుడే స్థిరమైన వ్యర్థ నిర్వహణ వ్యవస్థను నిర్మించగలమని తెలిపారు. ఈ సందర్భంగా హుల్లాదేక్ రీసైక్లింగ్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ శ్రేయ ఖండేలియా రావత్ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించేందుకు బాధ్యతాయుతమైన ఈ-వేస్ట్ నిర్వాహణ పద్ధతులను అవలంబించాల్సిన అవసరం ఉందన్నారు. వాడిన ఎలక్ట్రానిక్ పరికరాలను సరిగా నిర్వహించకపోతే అవి పర్యావరణాన్ని ధ్వంసం చేయడమే కాకుండా, వాటిలో ఉండే విషపదార్థాలు తీవ్రమైన అనారోగ్య సమస్యలను కలిగిస్తాయని తెలిపారు. సమర్థవంతమైన ఈ-వేస్ట్ నిర్వహణ కోసం వ్యక్తులు, పరిశ్రమలు, సంస్థలు కలిసి పని చేయాలన్నారు. అవగాహన, సేకరణ, రీసైక్లింగ్ ఈ మూడు సమన్వయంతో జరిగితేనే పర్యావరణ పరిరక్షణ సాధించగలమన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్‌కి చెందిన శ్రీనివాసన్ మూర్తి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ చంద్ బాషా పాల్గొన్నారు.